# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

సోమవారం 22, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు






# తీరొక్క పూలతో.. తీరు తీరుగా..

అమ్మ కాని అమ్మ బతుకమ్మ

మొదలైన పూల జాతర

దారులన్నీ పూల దారులే

ఇంద్రధనస్సులా వీధులన్నీ వర్ణరంజితం

తొమ్మిది రోజులు తొమ్మిది తీర్లుగా

ధూంధాం కొనసాగనున్న వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 21**

తెలంగాణా లో అతిపెద్ద వసంత పండుగ,ప్రకృతి పూల పండుగ బతుకమ్మ పండుగ మండలంలో ఘనంగా ప్రారంభమైంది.సంవత్సరంలో ఎన్ని పండుగలు వచ్చినా ఈ పండుగకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ పండుగకు కూడా ఇవ్వరు.దేవాలయంలో దేవుడికి పూజ చేయాలంటే పూలతో చేయాలి.అటువంటి పూలకే పూజ చేసే పండుగ ఈ బతుకమ్మ పండుగ.మహాలయ అమావాస్య(పెత్రామాస)నాడు ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ పండుగ,తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా నిర్వహించే బతుకమ్మ పండుగ తొలి రోజు ఆదివారం తీరొక్క పూలతో తీరు తీరుగా బతుకమ్మలను పేర్చుకొని ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో తామర, తంగేడు, గునుగు, బంతి తదితర

2 లో..



# మాయదారి రహదారి

## ఎంఎల్ఏ పరువు తీస్తున్నది

2 లో..

**అశ్వారావుపేట/ప్రభాతవార్త**

పట్టణంలోని పేటమాలపల్లి గ్రామాన్ని ఖమ్మం రాజమండ్రి జాతీయ మార్గంతో దగ్గరదారిలో అనుసంధానించే ప్రధాన రహదారి పనుల్లో భారీ అవినీతి జడలువిప్పి నాట్యం చేస్తున్నది. ఒకటికాదు రెండుకాదు ఏకంగా రూ.3కోట్లకు పైగా ప్రజాధనం నిలువునా నీరుగారిపోతున్నది. 2కిలోమీటర్ల చిల్లర నిడివిలో కొత్తగా ఎర్త్‌వర్క్‌తో పునాదివేసి, గరిష్ఠంగా రెండు పొరల బేస్‌మెంట్ తర్వాత చివరిగా తారుని వేయాల్సి ఉన్న ఈ ఐటిడిఏ రోడ్‌ని మారుబేరాలకు వర్క్ చేజిక్కించుకున్న కొందరు వలస కాంగ్రెస్ వ్యక్తులు ఏవిధంగా ముస్తాబు చేస్తున్నారో, పైపై మెరుగులెలా దిద్ది షో చేస్తున్నారో ఇలా అక్షర రూపంలో చెబితే పూర్తిగా అర్థం కాదు. ఒక్కసారి ఓపిక చేసుకుని ఒక్కడుగు అలా తిరిగి వస్తే ఈ సమీకృత గిరిజనాభివృద్ధి నిర్వాకాన్ని కళ్ళారా చూసిరావచ్చు. పేటమాలపల్లి నుంచి మొదలయ్యే

అభాసుపాలవుతున్న అధికార పార్టీ

పేటమాలపల్లి దారిలో అవినీతి దందా

మూడుకోట్ల పనుల్లో నాణ్యతాలోపాలు

నాసిరకం నిర్మాణంపై దుమ్మెత్తిపోస్తున్న ప్రజలు

నెల రోజులు కాకుండానే లేచిపోతున్న తారుపొర

నందమూరినగర్ వద్ద భారీకోత

సాంకేతిక ప్రతిపాదనల్లోనే డొల్లతనం

ఇంతకీ కాంట్రాకర్ అడ్రసెక్కడ

మారుబేరాలకు కొన్న వలస నాయకులెవరు

చేతులెత్తేసిన ఇంజనీర్లు

ఉద్యమానికి సిద్ధమవుతున్న ప్రతిపక్ష బిఆర్ఎస్



2వ పేజీలో...

# రెచ్చిపోతున్న... మట్టి మాఫియా

సీతారామ ప్రాజెక్ట్ కాల్వపై.. అక్రమం హల్ చల్

రాజకీయ అండదండలతో దర్జాగా దోపిడీ

ప్రభుత్వ ఆస్తిని కాపాడేందుకు యంత్రాంగం అష్టకష్టాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త**

చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామం సమీప నుంచి జూలూరుపాడు మండల పరిధిలోని పాపకొల్లు అటవీ ప్రాంతంలో ఉన్న పోలారం చెరువు వరకు సుమారు 11 కిలోమీటర్ల మేర సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్మాణం జరుగుతోంది. ఈ నిర్మాణం దాదాపు పదేళ్ల క్రితం ప్రారంభించినా నేటికీ పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయి. కాల్వ నిర్మాణం పూర్తి దశకు చేరుకోలేదు. సుమారు 80 శాతం పనులు మాత్రమే ఈ ప్రాంతంలో ప్రాజెక్టు పూర్తి

# బరితెగించిన.. బడాబాబులు



2వ పేజీలో...

**చింతకాని ప్రభాతవార్త**

మేమే మోనార్క్‌లుగా చలామణీవుతున్న అదుర్స్

కాసులకు కక్కుర్తి పడిన రెవెన్యూ అధికారులు ...?

30 ఏళ్ల నుంచి యమ దర్జాగా అనుభవిస్తున్న వైనం

ఒకే భూమి ఒకే నెంబర్ తో ఇద్దరికి రిజిస్ట్రేషన్

పాస్ పుస్తకాలు జారి పది ఎకరాలకుగాను 20 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న దుస్థితి

# తీరొక్క పూలతో... తీరుతీరుగా

**(మొదటి పేజీ తరువాయి..)**

స్థానికంగా దొరికే పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వాటన్నింటినీ ఒక దగ్గర చేర్చి చుట్టూ చేరి కోలాటాలతో, సాంస్కృతిక సాంప్రదాయ ఆట పాటలతో మహిళలు, యువతులు ఆడి పాడారు. తెలంగాణా సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన ఈ పూల పండుగలో చిన్న పిల్లల దగ్గరనుండి పండు ముసలివారు వరకు పాటలు పాడుతూ హోరెత్తించారు, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో, చిత్తూ చిత్తూ ల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ..అంటూ ఊరూ వాడా మార్మోగిపోయింది. ప్రతివీధి అందమైన రంగురంగుల బతుకమ్మలతో వర్ణ రంజితమై ఇంద్రధనస్సు తో పోటీ పడింది. ప్రధాన కూడళ్ల వద్ద పెట్టిన బతుకమ్మలు భూమాతను అలంకరించినట్లు కనిపించాయి. ఎప్పుడెప్పుడా తల్లివారింటికి వెళ్ళేది అని ఎదురుచూసిన ఆడపడుచుల రాకతో ప్రతి ఇంటా సందడి వాతావరణం నెలకొంది. మనుమలు, మనుమరాళ్ల రాకతో, పై చదువుల కొరకు ఇంటికి దూరంగా వెళ్ళిన వారందరూ ఇళ్లకు చేరేసరికి పల్లెలన్నీ కళకళలాడాయి. ప్రజలు ఉదయాన్నే ఇల్లువాకిలి శుభ్రపరచుకొని స్థానికంగా ఉండే పురోహితుల దగ్గరకు వెళ్ళి పితృదేవతలకు, తమ పూర్వీకులకు నివేదన చేసి మధ్యాహ్నం బతుకమ్మలు పేర్చారు. సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించుకుని, అమ్మ కానీ అమ్మ బతుకమ్మా దీవించమ్మా అని గౌరమ్మకు సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించి నీళ్లలో వదిలిపెట్టిన తరువాత గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఒకరికొకరు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. తొలిరోజు జరుపుకున్న ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకల్లో ప్రజల్లో ఐక్యతను చాటేలా కులమతాలకు అతీతంగా, సబ్బండ వర్గాలు, తారతమ్య బేధాలు లేకుండా ఘనంగా నిర్వహించారు. ఎంగిలిపూవు బతుకమ్మ తో గ్రామాల్లో మొదలైన సందడి తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పండుగ తో ముగియనుంది. తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా ఆడపడుచులు వివిధ రకాల పూలతో వివిధ రకాల నైవేద్యాలతో వేడుకలు జరుపుకోనున్నారు. ఈ తొమ్మిది రోజులు పూల జాతర ను ధూమ్ ధామ్ గా జరుపుకోనున్నారు. ఈ జాతరలో మేము సైతం రెడీ అంటూ పూలన్నీ సింగిడి పరుచుకున్నట్లు ధరణి పై విరబూస్తున్నాయి. కుంటలు చెరువులు బతుకమ్మలను అక్కున చేర్చుకోవడానికి నిండుగా ఉన్నాయి. గ్రామాల్లో సాయంత్రం వద్దనుండి అర్ధరాత్రి వరకు కోలాట పాటలతో, సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు క్రిక్కిరిసిపోన్నాయి. దీనికి తోడు సోమవారం నుండి దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి. నిర్వాహకులు ఇప్పటికే దేవీ నవరాత్రులు నిర్వహించటం కోసం మండపాలను సిద్ధం చేశారు. విజయ దశమి వరకు ఫుల్ జోష్ తో పల్లెలు పులకరించబోనున్నాయి.

# బరితెగించిన... బడా బాబులు

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 21**

జిల్లా కలెక్టరేట్ కు ఆనుకొని ఉన్న కోట్ల రూపాయలు విలువ చేసే భూములపై ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వర్తక వ్యాపార ప్రముఖులు కన్ను పడటంతో కొంత భూమిని కొనుగోలు చేసి అట్టి భూమిని రికార్డులలో డబల్ చేసి అదురు బెదురు లేకుండా మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరు అన్న రీతిలో పది ఎకరాల ఆరుకుంటల భూమికి ఏకంగా 20 ఎకరాల 13 గుంటల భూమిని ఒకే రిజిస్టర్ డాక్యుమెంట్ నెంబర్తో రిజిస్ట్రేషన్ చేయించుకొని మేమే మోనార్కులు మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరనే 30 ఏళ్ల నుంచి అనుభవిస్తూన్న బడా బాబుల అదుర్స్ బరితెగింపు పై నోరు మెదపని సంబంధిత రెవెన్యూ అధికారుల తీరుపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని వందనం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 68/2 69 /ఆ/2 91/ఆ/2 92/ఆ/2, 94/ ఇ ఈ సర్వే నెంబర్లలో పది ఎకరాలు ఆరున్నర కుంటల భూమి కలదు .. ఇదే సర్వే నెంబర్లకు బై నెంబర్ల రికార్డులో పొందు పరిచి 1995 నుండి నేటి వరకు ఖమ్మం పట్టణానికి చెందిన ఓ వర్తక వ్యాపారలకు చెందిన బడా బాబులు ఇద్దరు అన్నదమ్ములు క్రయం ద్వారా సక్రమించిందని అప్పట్లోనే సాదా బైనామాలతో రిజిస్ట్రేషన్ చేయించుకొని యమదర్జాగా అనుభవిస్తున్న పరిస్థితి నెలకొంది గద్దించి శిక్షించాల్సి న అధికారులే తమ జేబులో ఉన్నారేమో తెలియదు గాని అక్రమానికి పాల్పడ్డారు అనటంలో సందేహం లేదనిపిస్తుంది ఈ భూమికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు నెంబర్ 2339/95, 2775/95 ,3282/95 ,1153/96 నెంబర్లతో కూడిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను ఈ ఇద్దరూ అన్నదమ్ముల పేరుపై వేరువేరు ఖాతా నెంబర్లను జతపరిచి అట్టి సర్వే నెంబర్లలో ఉన్న పది ఎకరాలు ఆరున్నర కుంటల భూమికి గాను 20 ఎకరాల 13 కుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకొని చెరో పది ఎకరాల భూమికి పట్టపాస్ పుస్తకాలు చేయించుకోన్న వ్యవహారం బట్టబయలైంది కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న రైతుబంధు, ప్రధానమంత్రి పసల్ బీమా పథకాలు ద్వారా వచ్చే నగదు తో పాటు వీరు భూమిని అనుభవించడమే కాకుండా ఈ భూములు పై లక్షల రూపాయల వివిధ రకాల రుణాలు తీసుకొని తిరుగుతున్న దౌర్భాగ పరిస్థితి నెలకుందంటే విరితెగింపు ఏ స్థాయిలో ఉందో చూస్తే అర్థమవుతుంది రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి యంత్రాంగం ద్వారా ఆర్థికమైన కోట్ల రూపాయలు విలువచేసే ఈ భూమి యజమానుల రికార్డులను తారుమారు చేసి వారికి అనుకూలంగా సృష్టించు కోవడం జరగమెరిగిన సత్యంగా కనిపిస్తుంది అలాగే ఒకే సర్వే నెంబరు భూమికి సంబంధించి కొనసాగుతున్న రికార్డులలో ధరణి పోర్టల్ లో ఆన్లైన్ రికార్డులను పొందుపరిచే క్రమంలో క్షేత్రస్థాయి పరిశీలన పర్యవేక్షణ నిర్వహించి బై నెంబర్లతో మరొక పది ఎకరాల ఆరుకుంటలో భూమిని అదనంగా ఈ ఇద్దరు అనుభవిస్తున్న పరిస్థితి లేకపోలేదనీ స్థానికులు బలంగా ఆరోపిస్తున్నారు నిజంగా కళ్ళుండి కళ్ళు లేని కబోదుల రెవెన్యూ అధికారులు నిద్రమత్తులోజోగుతూ కాసులకు కక్కుర్తి పడి ఇంతటి అక్రమానికి పాల్పడి ఉండబట్టే ఈ బడా బాబులపై చర్యలు తీసుకోకపోవటాని వెనుక దాగి ఉన్న మతాలబు ఏంటో అర్థం కావడం లేదని కొందరు విమర్శలు వెలువెత్తుతున్నాయి అంతేకాకుండా రామలింగేశ్వర స్వామి ఆలయనికి విషయమై దేవస్థానానికి సంబంధించిన రహదారిని సైతం ఆక్రమించుకొని చుట్టూ ఫెన్సింగ్ వేసుకొని అనుభవిస్తున్నారు వీరితో రెవెన్యూ శాఖలోని కొందరు అధికారులు రూపాయి కారి ఒప్పందాలు చేసుకో బట్టే ఇలాంటి అక్రమానికి పాల్పడి ఉంటారని చర్చనీయాంశంగా మారింది ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక స్థాయిలో పరిశీలించి అధికారుల సైతం బురిడీ కొట్టించి అదనంగా భూమిని రిజిస్ట్రేషన్లు చేయించుకొని అనుభవిస్తున్న బడా బాబులను శిక్షించడంతోపాటు చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# మాయదారి రహదారి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈవర్కు సోకు చూసేందుకు ద్వి నేత్రాలు చాలవు. పై పొరలు ( జిఎస్బి బేస్) ఎంత పలుచగా పోసిపారేశారో. ఏమాత్రం నాణ్యత లేదు. వర్షాలకు చాలావరకూ కొట్టుకుపోయింది కూడా. సైడ్ బరమ్స్ సంగతి చెప్పే పనేలేదు. వెడల్పులో ఒక క్రమ పద్ధతి (యూనిఫామిటీ) ఉండదు. ఒకచోట ఒకలా ఇంకో చోట ఇంకోలా రకరకాల వెడల్పులు కనిపిస్తున్నాయి. ఇకపోతే చెక్‌పోస్ట్ వైపు నుంచి కొంతదూరం తారు పోశారు. పోసి నెలతిరక్కముందే పై పొర రేగిపోతున్నది. అసలు ఈ పోర్షన్‌లో క్వాలిటీయే లేదు. ఊరికే పేడ అలికినట్లుగా మొక్కుబడిగా తారు రోడ్ వేశామనిపించారు. మేం అనడం కాదు ఎవరు వెళ్ళి చూసినా.,వీళ్ల బండారం బయటపడుతుంది. దాచేస్తే దాగేది కాదు కదా.

**నవరసనటనా సార్వభౌములు**

ఈ రహదారి చాలా ప్రధానమైందని ఇందాకే చెప్పుకున్నాం. ఎందుకంటే ఈ మార్గంలో వ్యవసాయ అవసరాలు చాలా ఎక్కువ. అంతేకాదు జాతీయ రహదారిని చేరడానికి పేటమాలపల్లి పరిసర ప్రజలకు ఇది షార్ట్‌కట్. అందుకనే దీని మంజూరీకి ఇంత ప్రాధాన్యతనిచ్చారు. పోయిన బిఆర్ఎస్ ప్రభుత్వంలో నాటి ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు పనిగట్టుకుని దీన్ని శాంక్షన్ చేయించారు. ఇందుకోసం పట్టణంలోని ఒకరిద్దరు ఆర్థిక చేయూతనీ సమకూర్చారు. ఐతే ఆ ప్రభుత్వం పడి కాంగ్రెస్ గద్దెనెక్కడంతో నాటి పెట్టుబడిదారుల ఆశలు తలకిందులయ్యాయి. తెరమీదకి కొత్త ఏక్టర్లు తన్నుకొచ్చారు. గమ్మత్తేమంటే ఈ నూతన తారాగణం కూడా దిగిపోయిన బిఆర్ఎస్‌లోనూ తమ నటనా కౌశలాన్ని ప్రదర్శించిన వారే. "నటకిరీటి, నటసామ్రాట్, నవరసనటనా సార్వభౌమ" అబ్బో ఇలాంటివెన్ని ఉన్నాయో అన్ని బిరుదులూ కవ్వంతో చిలికిమరీ వీళ్ళకి పెట్టొచ్చు. అంతటి వారు. అందుకనే పార్టీ మారినా పనుల్ని దక్కించుకోవడంలో ముందే ఉన్నారు. సరే ఎవరైతేనే ప్రజలకు రోడ్ ఏర్పడితే చాలనుకున్నారంతా. కానీ ఏం లాభం. అసలు నాణ్యత లేదు. నందమూరినగర్ దగ్గర అప్పుడే సైడ్ డ్రెయిన్ భారీ కోతకు గురైపోయింది. క్రమేపీ త్వరలోనే అది రోడ్‌మొత్తాన్నీ కోసిపారేస్తుంది. ఇంజనీర్లు కనీసం ఈ ప్రదేశంలో ప్రత్యేక సాంకేతిక ఏర్పాట్లు చేయలేకపోయారు. పక్కా డ్రెయిన్ కట్టి ఆ తర్వాతే ఇక్కడ రోడ్ వేయాలి. లేకపోతే ఇది ఆగదు. చంటిబిడ్డనడిగినా ఈ విషయాన్ని చెబుతారు. మరి అంత పెద్ద ఇంజనీర్ల మెదళ్ళకు ఈ పాటి కనీస స్పృహ ఎందుకు లేకపోయిందో అర్థంకాదు. ఇదే విషయం మీద ఇక్కడ నిత్యం తిరిగే ప్రజలు, ఆ ఐటిడిఎని తిట్టిపోస్తున్నారు. శాపనార్థాలు పెడుతున్నారు.

**ఇంతకీ కాంట్రాక్టరెక్కడ**

దీని కాంట్రాక్టరెవరో ఎక్కడుంటారో ఎవరూ చెప్పడం లేదు. మారుబేరగాళ్లు మాత్రం రోడ్‌మీద పనుల నిర్వహణ సాగిస్తూ అప్పుడప్పుడూ కనిపిస్తుంటారు. ఓ సందర్భంలో నైతే వర్క్ జరుగుతున్నా సంబంధిత యంత్రాంగం లేనేలేదు. మారుబేరగాళ్ళే ఇంజనీర్లలా అన్నీ వాళ్ళే అమర్చేసుకుంటారు. రూ.3కోట్లకు పైగా శాంక్షనున్న ఈవర్కుని మారుబేరానికి కొనుగోలు చేశారంటే., ఇదెంతవరకూ నిర్వాకమవుతుందో, అసలు కాంట్రాక్టర్‌కి ఎంత మిగలాలో, ఈ మారుబేరగాళ్ళు ఎంత మార్జిన్ పెట్టుకోవాలో ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ పనుల సొగసు చూడతరమా. ఇక్కడ ఇంకో ఇబ్బంది ఐటిడిఎ కి ఉన్నది. ఈ వర్క్‌ని మంజూరు తెచ్చింది బిఆర్ఎస్ వాళ్ళు. అందుకనే దీని భ్రష్టత్వంమీద పెద్దఎత్తున ఆ నాయకత్వం పోరాటానికి ఏర్పాట్లు చేసుకుంటున్నది. "మాయదారి రహదారి ఎంఎల్ఎ ఆదినారాయణ పరువు తీయబోతున్నది. అధికార పార్టీని అభాసుపాలు చేయబోతున్నది".

**పరిశీలిస్తాం : డిఈఈ బాపనయ్య**

దీనిపై అశ్వారావుపేట ఐటిడిఎ బాపనయ్య వద్ద ప్రభాతవార్త విషయాన్ని ప్రస్తావించగా, తాను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానన్నారు.

# రెచ్చిపోతున్న... మట్టి మాఫియా

**(మొదటి పేజీ తరువాయి..)**



చేసుకోవడం జరిగింది. అటవీ, రెవెన్యూశాఖలకు చెందిన భూములతో పాటు రైతులకు చెందిన భూములను కూడా సీతారామ ప్రాజెక్టు కాల్వ నిర్మాణం కోసం సేకరించారు. ప్రాజెక్ట్ ఇంజనీర్ల పర్యవేక్షణలోనే పనులు సాగుతున్నాయి. పెద్ద ఎత్తున కాల్వ నిర్మాణాలు చేపట్టడంతో కాల్వ వెంట రెండు వైపులా మట్టి, పెద్ద బండరాళ్లు గుట్టలుగా ఏర్పడ్డాయి. ఇదంతా ప్రభుత్వ ఆస్తి కావడంతో కాపాడేందుకు ప్రాజెక్టు ఇంజనీర్లు నిరంతరం పర్యవేక్షి స్తున్నారు. ఇంతేగాక పెద్ద ఎత్తున జరుగుతున్న కాల్వ నిర్మాణ పనులకు అంతే మొత్తంలో మట్టి అవసరం కూడా ఉంటుంది. ఇందుకోసం సీతారామ ప్రాజెక్టు ఇంజనీరింగ్ శాఖ మట్టి తరలింపుకు ప్రైవేటు వ్యక్తులకు ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదు. సీతారామ ప్రాజెక్టు కాల్వపై మట్టి, బండరాళ్ల రక్షణ కోసం రెవెన్యూశాఖ, పోలీస్ శాఖల సహకారాన్ని సైతం ముందుగానే కోరారు. అయినా అక్రమార్కులు సీతారామ కాల్వ పొడవునా ఉన్న మట్టిపై కన్నేశారు. యంత్రాంగం కన్నుగప్పి మట్టి తరలించి సొమ్ము చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మట్టి, బండరాల రక్షణ కోసం ఎంత అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. మార్కెట్లో మట్టికి మంచి డిమాండ్ ఉండటంతో మట్టి తరలింపుకు కొందరు పోటీ పడుతున్నారు. అధికారులు హెచ్చరించినా ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. చివరకు ప్రాజెక్టు కాల్వ కట్టపై మాఫియా హల్ చల్ చేస్తోంది. మండల పరిధిలో 11 కిలోమీటర్ల పొడవున ప్రాజెక్టు కాల్వ ఉండటంతో యంత్రాంగానికి పర్యవేక్షణ కూడా కొంత కష్టతరంగా మారింది. అవకాశం దొరికినప్పుడల్లా అక్రమార్కులు జెసిబిలతో తవ్వి మట్టిని తరలించుకు పోతున్నారు. తక్కువ పెట్టుబడితో లాభసాటిగా ఉండటంతో మట్టి వ్యాపారం చేసేందుకు గ్రామాల్లో పలువురు పోటీ పడుతున్నారు. చివరకు ఏజెంట్లుగా అవతారమెత్తుతున్నారు. ఒక్కో గ్రామంలో ఒక్కొక్కరు రెండు, మూడు జెసిబిలను అద్దెకు తీసుకువచ్చి ఏజెంట్లుగా దందా చేస్తున్నారు. యంత్రాంగం హెచ్చరికలను కూడా మాఫియా లెక్కచేయడం లేదు. ప్రజల అవసరాన్ని ఆసరా చేసుకుని డిమాండ్ చేసి మరీ వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇంతేగాక మట్టి అక్రమ వ్యాపారానికి రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయంటూ దందా చేస్తుండడం గమనార్హం. ఒక్కోసారి అధికార యంత్రాంగానికి పట్టుబడిన సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేల మనుషులమంటూ అక్రమార్కులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ఏది ఏమైనా సీతారామ ప్రాజెక్టు కాల్వపై మట్టి మాఫియా ఆగడాలు ఎక్కువయ్యాయనే చెప్పవచ్చు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**సీతారామ కాల్వ మట్టిని తరలిస్తే కఠిన చర్యలు : ప్రాజెక్టు ఇంజనీర్ దేవదాస్ రాథోడ్**

సీతారామ ప్రాజెక్ట్ కాల్వ మట్టిని ఎటువంటి అనుమతులు లేకుండా జెసిబిలతో తవ్వి తరలించుకుపోవడం నేరమని, ఇటువంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్ దేవదాస్ రాథోడ్ తెలిపారు. ప్రాజెక్టు కాల్వ పొడవునా పెద్ద మొత్తంలో ఉన్న మట్టి, బండరాళ్లు ప్రభుత్వ ఆస్తి అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అన్నారు. ప్రజల అవసరాల కోసం మట్టి అవసరమైతే నిర్దిష్ట నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకోవాల్సి ఉందన్నారు. రెవెన్యూ, పోలీస్ శాఖల సహకారంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా... డ్రైవర్ మృతి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు ఇసుక ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన నేలకొండపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని బుద్దారం గ్రామ పంచాయతీ శివారులో అదివారం తెల్లవారు జామున ఇసుక ట్రాక్టర్ బోల్తాపడింది. దీంతో డ్రైవర్ మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా లోని అనంతగిరి మండలం లోని కొత్తగూడెం గ్రామానికి చెందిన వస్త్రం నాయక్ (17) ఇసుక లోడు తో వస్తున్న ట్రాక్టర్ ను బుద్దారం మూల మలుపు వద్ద అతివేగంగా నడపడంతో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద పడి డ్రైవర్ అక్కడికక్కడ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు



కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టమ్ నిర్వహించారు. మండలం లోని బుద్ధారం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి తదితర గ్రామాలలో ఇసుకాసురులు యదేశ్చగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. ఇసుక ట్రాక్టర్ ను స్థానికులు లేదా వివిధ శాఖల అధికారులు ఎక్కడ పట్టుకుంటారోనని భయంతో తెల్లవారు జామున అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పట్టపగలే ఇసుక ను తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవటంతో చివరకు మైనర్లు కూడ ట్రాక్టర్ డ్రైవర్లుగా మారుతున్నారు. ఇసుక మాఫియా స్వార్థం కోసం ఓ మైనర్ బలైయ్యాడు. అంతే కాకుండా గ్రామాలలో ఇసుక ట్రాక్టర్లు డెక్కుల మోత తో అతి వేగంగా నడపుతుండుటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఇసుక మాఫియా పై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మొక్కలు నాటిన బిజేపి నాయకులు



*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బిల్లుపాడులో గ్రామంలో సేవ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా మండల బిజేపి కమిటి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మండల కమిటి అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటటం ద్వారా భవిష్యత్ తరాలకు కాలుష్యరహిత సమాజాన్ని అందించిన వారం అవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా నరేష్, రాయల రమేష్, యద్దనపూడి శ్రీనివాసరావు, తమ్మిశెట్టి కృష్ణ, బుద్దగిరి రామారావు, తొండపు రవి, వెంకటయ్య, కటికి నరసింహారావు పాల్గొన్నారు.

## బిల్లుపాడులో రైతుల ఆందోళన



*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో వేసిన వరి పంటల్లో కలుపు మందులు పనిచేయక పిచ్చి చెట్లు పెరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. అన్నారుగూడెం, గోపాలపేట, బిల్లుపాడు గ్రామాల్లో రైతులు వరి పొలంలో వెదజల్లే పద్ధతిలో సాగు చేయగా కలుపు నివారణ కోసం కంపెనీల మందులు పిచికారి చేసినా ఫలితం రాకపోగా, వరిని పోలిన దొంగ వరి విస్తరించి రైతులను అప్పుల పాలు చేస్తుందని, వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు కంపెనీలపై విచారణ జరిపి రైతులను రక్షించాలని ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో రైతులు కొమ్మినేని శ్రీనివాసరావు, వెల్లంకి వెంకటేశ్వర్లు, మల్లీడి రామారావు, కొమ్మినేని బాబూరావు, గాదె కృష్ణారావు, పెరిక కిరణ్ గౌడ్, తమ్మిశెట్టి కృష్ణ, తొండపు వెంకట కృష్ణ కోరారు.

## తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు

*కొండమల్లేపల్లి,21సెప్టెంబర్,ప్రభాతవార్త:*

కన్నతండ్రి మృతి చెందడంతో తనయురాలు తలకొరివి పెట్టిన ఘటన ఆదివారం మండల కేంద్రంలో జరిగింది. దేవరకొండ మండలం, కొండభీమనపల్లి గ్రామానికి చెందిన అందుగుల శ్రీను(46) సుమారు 20ఏళ్ల క్రితం బతుకుదెరువుకోసం కుటుంబ సభ్యులతో వచ్చి పట్టణంలో నివాసం ఉంటున్నారు.అతనికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

## నేటి నుండి కోట మైసమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



తల్లాడలోని కోట మైసమ్మ తల్లి ఆలయంలో నేటి నుండి అక్టోబర్ 2వ తేదీ వరకఉ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ లగడపాటి నెహ్రూ తెలిపారు. ఉదయం నుండి రాత్రి వరకు పూజా కార్యక్రమాలు, అమ్మవారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు అందజేయడం జరుగుతుందని, భక్తులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించిన దళిత బిడ్డ

### ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన గొడ్ల సంధ్యారాణి

#### వైద్య విద్యకు ఆర్థిక సహకారం అందించాలని తల్లిదండ్రుల వేడుకోలు

*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది ఓ దళిత బిడ్డ. ఇటీవల నిర్వహించిన దేశ వ్యాప్త నీట్ పరీక్షల ఫలితాల్లో అన్నారుగూడెంకు చెందిన గొడ్ల సంధ్యారాణి 13597 ర్యాంక్ రావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించింది. సంధ్యారాణి మొదటినుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యనభ్యసించింది. తల్లీదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుంటేనే కుటుంబ గడిచే పరిస్థితి ఉంది. గత సంవత్సరం నీట్ పరీక్షలు వ్రాయగా నీట్ ఫలితాల్లో ఆశించిన ర్యాంకు రాకపోవడంతో తల్లీదండ్రుల ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోవడంతో సంధ్యారాణి డిగ్రీ చేయమని తల్లిదండ్రులు కోరారు. మేనమామలు సంధ్యారాణి చదువుల తల్లి అని గమనించి నీట్ పరీక్షల్లో కోచింగ్ ఇప్పించగా రెండు రోజుల క్రితం ఫలితాలు రాగా ఎంబీబీఎస్ సీటు సాధించడంతో కుటుంబ సభ్యులు, మేనమామల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. ఇంత వరకు బాగానే ఉన్నా ఎంబీబీఎస్ చేయడానికి ఫీజు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్నారు.

**దాతల కోసం ఎదురుచూపు....**

తన కుమార్తె సంధ్యారాణి ఎంబీబీఎస్‌లో సీటు రావడం సంతోషంగానే ఉన్నా ఉన్నత విద్యకు హాస్టల్‌లో ఉంటూ చదువుకోవడానికి దాతలు ముందుకు రావాలని తల్లిదండ్రులు గొడ్ల బాబు ప్రాధేయపడుతున్నారు. తనకు ముగ్గురు కుమార్తెలు అని వారిని తన పరిధిలో ఉన్నత చదువులు చదివిస్తున్నా వైద్య విద్యకు సహకారాన్ని దాతలు, స్వచ్ఛంద నిర్వాహకులు తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహకారం అందించాలని వేడుకుంటున్నారు.

## బతుకమ్మ ఉత్సవాలు

*తల్లాడ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఎంతో అంగరంగ వైభవంగా దసరా పండుగ బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించబడుతున్నాయి .తెలంగాణ ఆడపడుచుల ప్రత్యేకమైన పూల పండుగ అయినటువంటి బతుకమ్మ సంబరాలు నిర్వహింపబడుతున్నాయి మహిళలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బతుకమ్మ సంబరాలు జరుపుకొంటున్నారు. శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం ఆలయ కమిటీ కేశవపురం.



# నేరాలు-దారుణాలు

## అక్రమ ఇసుక రవాణా దారులకు కఠిన శిక్షలు తప్పవు

*ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 21:*



ముదిగొండ పోలీసులు అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు.ఈ సందర్భంగా ముదిగొండ సీఐ ఓ.మురళి మాట్లాడుతూ, "అక్రమార్కులకు, అక్రమ రవాణా దారులకు చట్టపరమైన శిక్షలు తప్పవు. ఇకపై ఎవరు ఇసుక అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని స్పష్టం చేశారు. అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## 16వ డివిజన్ కొత్తూరులో భారీ అగ్ని ప్రమాదం.

*ఖమ్మం అర్బన్ సెప్టెంబర్ 21 ప్రభాత వార్త.*



ఖమ్మం నగరం 16వ డివిజన్ కొత్తూరులో నాలుగు అంతస్తుల భవనంఅగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో సుమారు రూ 20 లక్షల ఆస్తి నష్టం సంభవించింది . బాధితుని సమాచారం మేరకు ఖమ్మం నగరం కొత్తూరులో భారీ అగ్నిప్రమాదం జరిగింది. స్థానికంగా మూడంతస్తుల భవనంలో అంతస్తులోని నివాసంలో అగ్ని ప్రమాదం జరిగింది. వీడియో గ్రాఫర్ మారగాని వెంకట్ అనే వ్యక్తికి చెందిన భవనము గా పేర్కొనబడింది . ఈ ప్రమాదం లో ఇల్లంతా కాలిపోయింది. ఖమ్మం నేలకొండపల్లి ప్రాంతాల నుంచి వచ్చిన మూడు అగ్నిమాపక యంత్రాల తో సిబ్బంది మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. అయంతస్తులకు మంటలు విస్తరించకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. కుటుంబ సభ్యులంతా క్షేమంగా బయటపడ్డారు. సంఘటన ఎలా జరిగిందని అనే దానిపై అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు విచారణ జరుపుతున్నారు. 20 లక్షలకు పైగా నష్టం వాటిల్లి ఉంటుందని భావిస్తున్నారు.

## పోలీసుల తనిఖీలు



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :*

మణుగూరు పోలీసు ఆధ్వర్యంలో ఆదివారం మావోయిస్టు వారోత్సవాల సంద ర్భంగా మండలంలోని ప్రధాన కూడళ్లలో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. మణుగూరు అర్బన్ పార్కు సమీసంలోని హనుమాన్ టెంపుల్ వద్ద సీఐ పాటి నాగబాబు ఆధ్వర్యంలో ఎస్సై రంజిత్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి వచ్చి వెళ్లే వాహనాల ధృవీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానిత వ్యక్తులను విచారించి పంపారు.



# నవరాత్రుల మహోత్సవాల పనులు పరిశీలన



<u>భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :</u>

భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసి రోడ్డులో ఉన్న అతి పురాతన శ్రీ శివ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు జరుపుటకు కమిటీ కార్యవర్గ సభ్యులు గతంలో నిర్ణయించారు. ఇందులో భాగంగా నవరాత్రులు మొదటి రోజు సందర్భంగా ఉత్సవ ఏర్పాట్లను కమిటీ అధ్యక్షులు ఉంగరాల వెంకట్రావు, సెక్రటరీ రవికుమార్, కోశాధికారి వెంకట్రావు, కమిటీ సభ్యులు తుమ్మలపల్లి ధనేశ్వరావు బండారుశరత్, రమణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, పిఆర్వో వెంకట్ తదితరులు పరిశీలించి నివేదికను తయారు చేసుకున్నారు.




# భద్రాచలంలో అలరించిన బాలసుబ్రమణ్యం సంగీత లహరి



<u>భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :</u>

పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాచలం పట్టణంలో ఆదివారం నటరాజ్ ఎంటర్టైన్మెంట్స్ అండ్ ఈవెంట్ వారి ఆధ్వర్యంలో ఎస్పీ బాలసుబ్రమణ్యం సంగీత లహరి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. భద్రాచలంలోని గుప్తా కన్వెన్షన్ మందు జరిగిన ఈ కార్యక్రమాన్ని భద్రాచలం శాసనసభ్యుడు డా. తెల్లం వెంకటరావు ప్రారంభించగా ఆత్మీయ అతిథులుగా హైకోర్టు జడ్జి భీమపాక నగేష్, పట్టణ ప్రముఖులు పాకాల దుర్గాప్రసాద్ , బుడగం శ్రీనివాస్, పాల్రాజ్ కాలేజీ చైర్మన్ వరలక్ష్మి తో హాజరయ్యారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు బాలు పాడిన పాటలు పాడి బాలుని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నటరాజ్ ఈవెంట్స్ ఆర్గనైజర్ నటరాజ్ (కింగ్) తో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేడు తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి

<u>భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :</u>


తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు

భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ఆదివారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉదయం 10.30 నిముషాల నుండి మధ్యాహ్నాం 1 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరవుతారని, కావున మండల ప్రజలు తమ యొక్క సమస్యలపై అధికారులకు అర్జీలు సమర్పించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా బతుకమ్మ వేడుకలు

<u>దుమ్ముగూడెం ప్రభాతవార్త :</u>

దుమ్ముగూడెం మండలం కే.లక్ష్మి పురం గ్రామంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లా పెద్దలతో గౌరమ్మను స్మరిస్తూ ఆటపాటలతో బతుకమ్మని పేర్చి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంది భద్రమ్మ, యాసా జయమ్మ, కనుబుద్ది పద్మ, కృష్ణవేణి అనంతుల శోభ సావిత్రి, కొన్ని విజయ, మల్లమ్మ, కనుబుద్ది బిందు, శైలజ, కొంపెల్లి సౌజన్య, జలగం శిరీష, చంద్రకళ, కల్పన, దాసు పెల్లి, సునీత, జిలకర పద్మ, సరిత, యశోద, కట్టొజు నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.





# ఆదివాసీల పైన ఫారెస్ట్ దాడులు ఆపాలి

**- ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నిర్వహించాలి**

**- మాజీ ఎంపీ, టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిడియం బాబురావు**

<u>భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :</u>




పోడు చేసుకుంటున్న ఆదివాసి గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఆపాలని, ఏజెన్సీలో ప్రత్యేక డిఎస్సి నిర్వహించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మీడియా బాబురావు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణం లోని చందారావు భవనంలో టిఏజిఎస్ జిల్లా అధ్యక్షులు గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తరతరాలుగా ఆదివాసీలు సాగు చేస్తున్న భూములలో ఫారెస్ట్ అధికారులు పత్తి మొక్కలు, ఇతర పంటలను ధ్వంసం చేయడం ఆదివాసీల జోలికొస్తే ఊరుకో ఫారెస్ట్ అధికారులు దాడులను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సాగు చేస్తున్న ఆదివాసి లందరూకు అటవీ హక్కుల గుర్తింపు చట్టం 2006 ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలి కోరారు. ఈ ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది ఆదివాసి నిరుద్యోగులు చదువులు పూర్తి చేసుకుని ఎటువంటి ఉద్యోగ ఉపాధి లేకుండా నిరుద్యోగులుగా ఉన్న వారందరికీ ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీగా ఉన్న ఉన్న బ్యాక్లాగ్ పోస్టులను అసలైన ఆదివాసీలతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి ని వెంటనే నిర్వహించాలని కోరారు. జీవో నెంబర్ 3 ని గవర్నర్ ఆర్డినెన్స్ ద్వారా చట్ట రూపకల్పన చేయాలని లేదంటే రానున్న రోజుల్లో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యులు పాయం నరసింహారావు, మడివి రమేష్, సోయం జోగారావు, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్, సోడేం ప్రసాద్, మడకం సతీష్, కొమరం కాంతారావు, కాకా హనుమంతరావు, కుంజా విజయ, రవ్వ సారిక, పోడియం వెంకటేశ్వర్లు, మోకాలు రమేష్, సున్నం ప్రవీణ్, మాడెం రమేష్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటి సమాజానికి అవసరం

<u>సారపాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:</u>



జమాతే ఇస్లామీ హింద్ మహిళ విభాగం అధ్యక్షురాలు రుబినా ఆధ్వర్యంలో సారపాకలోని బసప్ప క్యాంపులో సిరాతున్నభి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐద్వా కమిటీ జిల్లా అధ్యక్షురాలు బి సీతాలక్ష్మి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధనలు నేటి సమాజంలో చాలా అవసరం అని ఆచరణ యోగమైనవి అన్నారు. నేటి సమాజంలో సినిమాల ద్వారా మొబైల్ ఫోన్ల ద్వారా నేరాలు అశ్లీలత రోజుకు పిచ్చి పిచ్చి గా పెరుగుతున్నాయని దాన్ని రూపుమాపటానికి ప్రవక్త బోధనలు పాటించి అమలుపరచడం మార్గమని తెలిపారు. మరో అతిథి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూలు ప్రిన్సిపల్ గీతా జ్యోతి మాట్లాడుతూ ప్రవక్త జీవితం ప్రతి మానవునికి ఆదర్శప్రాయమని ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న జమాతే ఇస్లామీ హింద్ వారికి అభినందనలు తెలిపారు. మహిళలందరూ సామాజిక స్పృహతో బయటికి వచ్చి ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు. ప్రవక్త జీవన విధానం ప్రతి ఒక్కరి మానవునికి ఆదర్శప్రాయమని తెలిపారు. జమాతే ఇస్లామీ సెంట్రల్ కమిటీ సభ్యురాలు డాక్టర్ ఆయేషా మాట్లాడుతూ అజ్ఞానంతో, అరకొర జ్ఞానంతో ఊగిసలాడుతున్న నేటి ఆధునిక తరానికి జ్ఞానకాంతులతో సన్మార్గం చూపిన యోధుడు ఈ లోకం వీడి దాదాపు 1450 ఏళ్లకు పైగా అవుతున్నా ఆ మహనీయుని బోధనలు ఇప్పటికీ మనవద్ద సురక్షితంగా ఉన్నాయంటే ఆ మహనీయుని విశిష్టత ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు . ఆ మహనీయుడు చెప్పినవి నేటి తరం ఆచరించగలిగితే ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఓ సత్సమాజం ఆవిష్కృతమవుతుంది. నేటి ఆధునిక పరిస్థితుల నేపథ్యంలో ముహమ్మద్ ప్రవక్త బోధనలు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఐక్య కమిటీ జిల్లా ఉపాధ్యక్షురాలు లీలావతి, సభ్యురాలు సరోజినీ , మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు సఫూరా, షహనాష్ , జమతే ఇస్లామీ హింద్ సారపాక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీటితో బూర్గంపహాడ్ మండలాన్ని సస్యశ్యామలం చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా**

<u>బూర్గంపహాడ్ ,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:</u>



సీతారామ ప్రాజెక్ట్ నీటితో బూర్గంపహాడ్ మండలాన్ని సస్యశ్యామలం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు (లడ్డా) అన్నారు. బూర్గంపహాడ్ మండల రైతులు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి ఆదివారం వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా రైతులు సీతారామ ప్రాజెక్ట్ నుండి పెదవాగుకు నీళ్లు మళ్లించడం వల్ల రామాపురం, ముసలమడుగు, సారపాక, నాగినేని ప్రోలు రెడ్డిపాలెం తదితర గ్రామాలలో సుమారు 20వేల ఎకరాలు సస్యశ్యామలం అవుతాయని తెలిపారు. దీని వల్ల వర్షాధారంతో సంబంధం లేకుండా, ఈ ప్రాంత ప్రజలు, రెండు పంటలు పండించుకోవచ్చని తెలిపారు. వెంటనే స్పందించిన పాయం సీతారామ ప్రాజెక్ట్ డీఈతో, ఏఈలతో చరవాణి లో మాట్లాడి, వెంటనే దానికి సంబంధించిన పనులు ప్రారంభించాలని ఆదేశించారు. రైతులు పాయంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా మువ్వా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెళ్లిన వెంటనే స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయడం ఆనందం గా ఉంది అని అన్నారు. ఈ సాగునీరు అందించడం వల్ల బూర్గంపహాడ్ మండల రైతుల గుండెల్లో చిరస్థాయిగా పాయం వెంకటేశ్వర్లు నిలుస్తారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గాదె వెంకటేశ్వర్రెడ్డి, ఎడమకంటి రోషిరెడ్డి, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాటం వెంకటరామిరెడ్డి, గల్ల సైదేశ్వరరావు, మదమంచి మాధవరావు, తంగళ్ళ ముత్తయ్య, పాయం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమం ప్రారంభించిన ఎస్పై సుమన్



పాల్వంచ టౌన్, ప్రభాతవార్త సెప్టెంబర్ 21:

అన్నదానం పవిత్రమైనది మానవసేవయే మాధవ సేవ సమితి వారు ప్రతి అమావాస్యకు ఒక 500 మందికి అన్న ప్రసాదం చేయటం చాలా అభినందనలు అన్నారు. మరియు ఐదుగురికి వేద పండితులైన బ్రాహ్మణోత్ములకు స్వయంపాకం ఇచ్చారు , ఈ అమావాస్య రోజున చేసే అన్న ప్రసాదము కార్యక్రమంలో ధన రూపేనా పాల్గొన్న వారందరికీ కూడా వారి ఇళ్లలో చాలా మంచి జరుగుతుంది అని బ్రాహ్మణోత్ములు తెలియజేశారు వర్తక సంఘము కన్వీనర్ చలవాది ప్రకాష్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విధంగా అయినా ఈ సెంటర్ కి వచ్చే నిరుపేదలకి ఒక్క పూట కడుపు నింపాలి ఈ సెంటర్‌కి దూరం నుండి గ్రామీణ ప్రాంతం నుండి వస్తారు అనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం చాలా అభినందనీయమని తెలియజేశారు ఈ కార్యక్రమం లో మానవసేవయే మాధవ సేవ సమితి అధ్యక్షులు బండారు సత్యనారాయణ చారి, వారి బృందం శ్రీనివాస చారి, రామాచారి, శివన్నారాయణ, నరసింహారెడ్డి, నరసింహారావు, సత్యం, దాసరి రాజు, వైకుంఠనాథ్, బ్రహ్మ రావు, వీరాచారి, రామాచారి, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# స్పెషలిస్ట్ క్యాంపులో రోగులకు ఇబ్బందులు తప్పవా..

- సమయపాలన పాటించని డాక్టర్లు
- రోగుల నిరీక్షణ
- రోగులకు అసౌకర్యం కలుగకుండా చూడాలి: ఏఐటీయూసీ



కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

కొత్తగూడెంలోని ప్రధాన ఆసుపత్రికి కార్డియాలజీ, న్యూరాలజీ, మెడికల్ గ్యాస్ట్రో మరియు యురాలజీ విభాగాలకు చెందిన డాక్టర్ లు ఉదయానికే రావాల్సి ఉండగా మ.12 గం. ల వరకు రాకపోవడంతో ఉదయాన్నే 6 గంటలకు పేర్లు ముందుగా నమోదు చెసుకొని వచ్చిన కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు ఇతర ప్రాంతాల రోగులు సుమారు 300 మంది తిండి తిప్పలు లేక వారు, వారి వెంట వచ్చిన వారు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గత నెల 10వ తేదీన కూడా స్పెషలిస్ట్ డాక్టర్లు ఇదే విధంగా 12 గం. లకు రావడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ విషయాన్ని ఆనాడే ఆసుపత్రి వర్గాలు దృష్టికి తీసుకెళ్లగా తగిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. అయినాకాని నేడు అదే పరిస్థితి పునరావృత్తమైంది. సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న సింగరేణి యాజమాన్యం ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం తగదని, రాబోయే ఈ క్యాంపుల్లో రోగులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు మరియు పరీక్షలకు ఎక్కువ సమయం పడుతుంది. కావున రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలి, వారికి సదుపాయాలు సమకూర్చాలి అదే విధంగా బయటినుండి వచ్చే డాక్టర్ లు ఉదయం 8 గంటలకే వచ్చే విధంగా చూడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) ఒక ప్రకటన ద్వారా యజమాన్యాన్ని కోరింది.

# బతుకమ్మ సంబరాలు జయప్రదం చేద్దాం

- మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

చుంచుపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:



తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ సంబురాలు నేటి నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుపనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తెలిపారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆశీస్సులతో నేటి నుండి నియోజకవర్గంలోని 5 మండలాల్లో జరగబోయే బతుకమ్మ వేడుకలకు జిల్లా నుండి ఎమ్మెల్యేలు హాజరవుతారన్నారు. ఇందిరమ్మ ప్రజాప్రభుత్వంలో అమలవుతున్న ప్రతి పథకంలో మహిళలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపిన దేవి ప్రసన్న నియోజకవర్గంలో మహిళల కోసం బతుకమ్మ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు మంత్రి పొంగులేటి అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. 22వ తేదీ పాల్వంచ రూరల్ ఏరియాలో జరిగే సంబరాల్లో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, 23వ తేదీ పాల్వంచ పట్టణంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, 24వ తేదీ లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, 25వ తేదీ కొత్తగూడెం పట్టణంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, 26వ తేదీ చుంచుపల్లి మండలంలో జరిగే వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొంటారని ఆదివారం సుజాతనగర్ మండలంలో జరిగే మొదటిరోజు బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరవుతరానికి ఆమె తెలిపారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు పొందే మహిళా మణులతో పాటు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల గ్రామ, అనుబంధ సంఘాల మహిళా నేతలు కార్యకర్తలు అత్యధికంగా హాజరై ఈ బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటేలా చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ పాత్రికేయ సమావేశంలో మహిళా నాయకులు హైమావతి, కొల్లు పద్మ, రమాదేవి, సంధ్య, రాజ్యలక్ష్మి, భవాని, అరుణ, రంగమ్మ, వెంకటరమణ, రేవతి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ లంబాడీలకు రాజ్యాంగం కల్పించిన హక్కు

- ఘనంగా గిరిజన లంబాడిల రిజర్వేషన్
- 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలు
- లంబాడీల ఆత్మగౌరవం దెబ్బతీస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు



కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

లంబాడి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద జరిగిన జరిగిన గిరిజన లంబాడీల రిజర్వేషన్ 50 సంవత్సరాల స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం భారత రాజ్యాంగానికి పుష్పాభిషేకం చేసి నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఆర్టికల్ 342 క్లాజ్ 1 ప్రకారం లంబాడీలు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా, కేంద్ర ఎస్టీ కమిషన్, పార్లమెంటు ఉభయ సభలలో ఆమోదం పొంది. భారత రాష్ట్రపతిచే సెప్టెంబర్ 18, 1976లో ర నోటిఫికేషన్ గెజిట్ ద్వారా తెలంగాణ రాష్ట్ర లంబాడీలు రాజ మార్గంలో ఎస్టీలుగా తేల్చబడ్డారని స్వతంత్ర భారతదేశంలో 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర లంబాడీలు ఎస్టీ రిజర్వేషన్ ఫలాలు అందక తీవ్రంగా నష్టపోయారని నేటికి విద్య, ఉద్యోగ, రాజకీయ వాటాల్లో గిరిజన జనాభాలో 70 ఉన్న లంబాడి తీవ్ర అన్యానికి గురవుతున్నారని కానీ కొంతమంది లంబాడీలపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ,తెర వెనుక నాయకులు,చేస్తున్న వారికి త్వరలోనే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గిరిజన చట్టాలైన 1/70, పెస,5వ షెడ్యూల్ ను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, న్యాయవాది లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ నాయక్, చుంచుపల్లి మాజీ ఎంపీపీ శాంతి బాయి,జుంకిలాల్, గోబ్రియా నాయక్, లాలు నాయక్,గిగిలీని రాష్ట్ర అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, గుగులోతు,శ్రీను నాయక్ , హరియ నాయక్, దేవిలాల్ నాయక్ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షు హథీరాం నాయక్, బాబులాల్ నాయక్, గాంధీ నాయక్ బోడ కృష్ణ నాయక్,బాలు నాయక్ , పంతుల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంపూర్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు, ముందస్తు బతుకమ్మ వేడుకలు

రుద్రంపూర్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:



జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు ,మహిళా సిబ్బంది పాల్గొని, సహజమైన వివిధ రంగుల పుష్పాలను సేకరించి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించి విధంగా బతుకమ్మను ఆకర్షణీయంగా అలంకరించారు, భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి విద్యార్థులు సిబ్బంది. బతుకమ్మ పాటలు పాడి డాన్స్ చేసి ఎంతో సంతోషంగా, కోలాహలంగా పండగ వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. తెలంగాణ అస్తిత్వానికి ప్రతిక బతుకమ్మ పండుగ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బాలాజీ, పిఈటీ, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్

- 234 మంది రోగులకు పరీక్షలు



కొత్తగూడెం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:

సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మెయిన్ హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించబడింది. రెనోవా హాస్పిటల్ నిపుణ వైద్యులు ఈ క్యాంప్‌లో సేవలు అందించారు. ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ఈ క్యాంప్‌లో పాల్గొన్నారు. మొత్తం 234 మంది రోగులు ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్డియాలజీ – 59 మందియూరాలజీ – 34 మందిగ్యాస్ట్రోఎంటరాలజీ – 52 మందిన్యూరాలజీ – 80 మందినెఫ్రాలజీ – 9 మంది విభాగాల వారిగా హాజరయ్యారు. ఈ హెల్త్ క్యాంప్‌ను చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం ఆదేశాల మేరకు, ..డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రు సలహా, ..చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ .. సూచనలతో ఏర్పాటు చేశారు. అడిషనల్ సీఎంవో ఉష పర్యవేక్షణలో ఈ సూపర్ స్పెషలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా.విశ్వమేధి, సైకరేసిస్ట్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ పి.బి. అవినాష్ , మెయిన్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్లు గడచినా పూర్తిగాని సీతారామ వంతెన నిర్మాణం

**- ప్రధాన రహదారిపై డైవర్షన్ రోడ్డు ప్రమాదకరం**






**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:** మండల పరిధిలోని జూలూరుపాడు వినోబానగర్ గ్రామాల మధ్యన సీతారామ ప్రాజెక్ట్ కాలువపై, తల్లాడ కొత్తగూడెం ప్రధాన రహదారి మార్గంలో నిర్మించ తలపెట్టిన పెద్ద వంతెన నిర్మాణం రెండేళ్లు గడిచినా నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. 30 లక్షలకు పైగా వ్యయంతో సీతారామ ప్రాజెక్టు కాలువపై ఆ ప్రాజెక్టు కాంట్రాక్టర్లు వంతెన నిర్మాణాన్ని చేపట్టారు. నిర్మాణ పనులు ప్రారంభం నాటి నుంచి నత్త నడకన సాగుతున్నాయి. ప్రధాన రహదారి కావడంతో నిత్యం రాత్రి పగలు తేడా లేకుండా వాహనాలు అతి వేగంగా తిరుగుతుంటాయి. పనుల ప్రారంభానికి ముందుగానే డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేసి పెద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్లను కూడా ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తగా ఏర్పాటు చేశారు. కానీ అతివేగంగా వస్తున్న వాహనాలు ఈ డైవర్షన్ రోడ్డు, స్పీడ్ బ్రేకర్ల వద్ద ప్రమాదాలకు గురవుతూనే ఉన్నాయి. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో మరింత ప్రమాదకరంగా మారుతుంది. ప్రాజెక్టు ఇంజనీర్ల పర్యవేక్షణలో వంతెన నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఏళ్ల తరబడి, ఇస్తారాజ్యంగా పనులు జరుగుతున్నా పర్యవేక్షక ఇంజనీరింగ్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఆ ప్రాజెక్టు ఉన్నతాధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలి

**- భీమా సౌకర్యం, సబ్సిడీ రుణాలు అందించాలి**

**- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య**




**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**

కార్లు, ట్రాక్టర్లు, లారీ తదితర భారీ వాహనాల మెకానిక్లను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రభుత్వాన్ని కోరారు. లక్ష్మీదేవిపల్లి మండలం, పాలకేంద్రం ఏరియాలో ఆదివారం జరిగిన కొత్తగూడెం ఏరియా వాహన మెకానిక్ల యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి అతిధిగా హాజరైన జమలయ్య మాట్లాడుతూ మెకానిక్లకు ఆదాయ భరోసా లేకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని, రోజువారీగా వచ్చే అరకొర ఆదాయం పేదలైన మెకానిక్ కుటుంబాల కడుపునింపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రాకతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నైపుణ్యత పెంచేందుకు ప్రభుత్వం ద్వారా ఉచిత శిక్షణతోపాటు ఆధునిక పరికరాల కొనుగోలుకు బ్యాంకులద్వారా వంద శాతం సబ్సిడీ రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ద్వారా భీమా చెల్లించాలని, విధినిర్వహణలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10లక్షల సహాయం అయించాలని, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్య సౌకర్యం కల్పించాలని కోరారు. న్యాయమైన డిమాండ్ల పరిస్కారంకోసం దశలవారీ ఆందోళనలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు గెడ్డాడు నగేష్, వాసిరెడ్డి మురళి, దీటి లక్ష్మీపతి, ఎండి యూసుఫ్, తోట రాజు, యూనియన్ నాయకులు గౌస్, అంజిరెడ్డి, అన్వర్ ఖాన్, నాగబాబు, కృష్ణ, మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాత పాల్వంచ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల





**పాల్వంచ టౌన్,ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**

ఎంగిలి బతుకమ్మ సందర్భంగా ఆదివారం రాత్రి పాత పాల్వంచ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల బతుకమ్మ మహిళలతో కలిసి ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, డిష్ నాగేశ్వరరావు, గుమ్మడివెల్లి సత్యం గుమ్మడివెల్లి శ్రీను, మురళి, మల్లెల నవీన్, గ్యాస్ ప్రకాష్ మహిళలు పాల్గొన్నారు.

# ఊరూరా బతుకమ్మ సంబరాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**



మహాలయ అమావాస్య సందర్భంగా ఆదివారం సాయంత్రం ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో బతుకమ్మ సంబురాలతో వాతావరణం కన్నుల పండువగా మారింది. ఆలయాలు, గ్రామ కూడళ్లలోని ప్రాంతాల్లో తీరొక్క పూలతో సుందరంగా తీర్చిదిద్దిన బతుకమ్మలు కొలువుదీరాయి. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను అలంకరించారు. గ్రామ కూడళ్లలో వేడుకల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక స్థలాల్లో బతుకమ్మలను ఒకేచోటకు చేర్చి ఉయ్యాల పాటలతో హోరెత్తించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాహలంగా పండుగను జరుపుకున్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా పల్లెల్లో బతుకమ్మ పండుగను జరుపుకున్నారు.




# బతుకమ్మ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**- మహిళామణులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల**

**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**



పూలను దేవతగా కొలిచే పండుగ బతుకమ్మ అని బతుకమ్మ పండుగ ప్రజల, మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని అన్నారు. ఆడబిడ్డలకు ఆత్మగౌరవం పెంచే పండుగ అన్నారు. తొమ్మిది రోజులు మహిళా సోదరీమణులు బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా,వైభవంగా ఆడి పాడాలని కొత్వాల అన్నారు.

# మహాలయ అమావాస్య సందర్భంగా పితృదేవతలకు తర్పణవిధి సమర్పించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల..

**పాల్వంచ టౌన్, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**



మహాలయ అమావాస్య (పిత్ర అమావాస్య) సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పితృదేవతలకు తర్పణవిధి సమర్పించారు. ఆదివారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో పూజారి పురాణం పవన్ కుమార్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పితృదేవతలకు శాంతి కొరకు తర్పణవిధి నిర్వహించబడుతున్నదని పూజారి అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల తో పాటు ఆయన సతీమణి విమలాదేవి దంపతులు పూజారికి స్వయంపాకం సమర్పించారు.

# చింతలతండాలో ముత్యాలమ్మ తల్లికి బోనాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:** మండల పరిధిలోని చింతలతండా గ్రామంలో ఆదివారం గ్రామస్తులు గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామ కూడలిలో నాభిశిల ప్రతిష్టా మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల సందర్భంగా గ్రామస్తులందరూ ఐక్యంగా భక్తి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రి బలిహరణ, జాగరణ కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే గ్రామంలో వేద పండితులు పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామంలోని అన్ని కుటుంబాల వారు చిన్న, పెద్ద తేడా లేకుండా ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు..



# అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్న సిపిఎం: కాంగ్రెస్ నాయకులు



**సెప్టెంబర్ 21 ప్రభాతవార్త ఎర్రుపాలెం:**

తెలంగాణ రాష్ట్రంలో మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అహర్నిశలు కృషి చేస్తుంటే చూసి ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకోవడమే అడ్డుకోవడమే లక్ష్యంగా సిపిఎం పార్టీ నాయకులు పనిచేస్తున్నారని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆదివారం ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు లింకు రోడ్లు అభివృద్ధి చేసే భాగంలో భాగంగా రైతులకు, రైతు కూలీలకు, మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ మండలం లోని వనరులను అనుమతుల ద్వారా గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. దీనిని చూసి సీపీఎం పార్టీ వారు విమర్శలు చేయడం తగదని దీనిని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు.. గ్రావెల్ త్రవ్వకాలు అభివృద్ధి పనులకు మాత్రమే జరుగుతున్నాయని, సిపిఎం నాయకులు పార్టీ సిద్ధాంతాలు పక్కన పెట్టి వ్యక్తిగత సిద్ధాంతాలు అమలుచేస్తున్నారన్నారు. సిపిఎం నాయకుల ఉడత ఊపుళ్లకు భయపడేదే లేదన్నారు.వారు చేసేది చైతన్యం లేని పాదయాత్రలని. గత కొద్దిరోజులుగా సిపిఎం నాయకులు ప్రకృతి సంపద దారిమల్లుతుందని, అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు జరుగుతున్నాయని చేస్తున్న రాద్ధాంతం పస లేనిదన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని, మార్క్సిస్టుల ఎజెండాను పక్కన పెట్టి సిపిఎం నాయకులు సొంత ఎజెండాతో సిపిఎం నాయకులు పని చేస్తున్నారన్నారు.జిల్లాలో ఎక్కడాలేని విధంగా మండలంలో సిపిఎం పార్టీ వింతపోకడలు పోతుందన్నారు. అధికారులపైన నిరసనల దాడికి దిగుతూ కాంగ్రెస్ నాయకులను,ప్రభుత్వ అధికారులను బెదిరించాలని చూస్తే సహించేది లేదన్నారు. రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా మధిరని తీర్చిదిద్దేందుకు నిత్యం కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క పేరును తలిచే నైతిక హక్కు కూడా సిపిఎం పార్టీకి లేదన్నారు. వేల కోట్ల నిధులతో రోడ్లు తీసుకొచ్చి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుంటే సిపిఎం నాయకుల కంటికి కనపడట్లేదా అన్నారు.ప్రతి గ్రామాన్ని మరో గ్రామానికి అనుసందానం చేస్తూ ఎన్నడూ లేని విధంగా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చాలనే లక్ష్యంతో ఉపముఖ్యమంత్రి కోట్లు వెచ్చించి రోడ్లను, ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నారన్నారు. మహారాష్ట్రలోని నాగపూర్ నుండి వరంగల్ఖమ్మం మీదుగా విజయవాడ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్ అవసరం ఉంటుందని ప్రభుత్వ అనుమతి పొందిన గ్రావెల్ క్వారీల నుంచి మాత్రమే గ్రావెల్ తోలకాలు జరుగుతున్నాయని. ఎన్నడూ జరగని అభివృద్ధి చూసి,గుండెలు బద్దలయ్యి అస్తిత్వం కాపాడుకోవాలని సిపిఎం నాయకులు ఆరాపడుతున్నారని, మీ ఆటలు ఇక చెల్లనివ్వమని ప్రశాంతంగా దినదినాభివృద్ధి చెందుతున్న మండలానికి మరకలు అంటిచొద్దని, అభివృద్ధిని అడ్డుకుంటామంటే జెండాలు తిరగబడతాయని మండల కాంగ్రెస్ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలపై నిరసనలు తెలిపితే స్వాగతిస్తాం, కానీ కొత్త సమస్యలు సృష్టించాలని చూస్తే ఉరుకొనేది లేదన్నారు. సిపిఎం నాయకులు అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తే ఆ చర్యలను ఎదుర్కొవటానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, పీసీసీ సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, నాయకులు చావ రామకృష్ణ, అనుమోలు కృష్ణారావు, శీలం వెంకటరామిరెడ్డి, మూల్పూరి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, అప్పారావు, పుల్లారెడ్డి, జాన్ బాషా, లక్ష్మణరావు, వెంకట నరసయ్య, బాబురావు, రాజీవ్ గాంధీ, వెంకటనారాయణ, రవి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు



**ముదిగొండ, ప్రభాతవార్త సెప్టెంబర్ 21:**

ముదిగొండ మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు మిగడ శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్టుగా ఆయన జిల్లా అధ్యక్షుడు తాత మధుకు లేఖ పంపించారు. నేడు మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాలనుంచి బిఆర్ఎస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భట్టి విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ప్రజాపాలనలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, మధిర నియోజకవర్గంలో జరుగుతున్న ప్రగతి చూసి పలు పార్టీలకు చెందినవారు ఆకర్షితులవుతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై అనేక పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తున్నారని పార్టీ నేతలు పేర్కొన్నారు. వెంకటాపురంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సన్నాక సమావేశంలో జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండల అధ్యక్షులు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో మాదిగలు సత్తా చాటాలి..

## - రాజకీయా పార్టీలకు అతీతంగా కలిసి రావాలి...



**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 21 :**



వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో మాదిగలంతా ఐక్యంగా ఉండి మాదిగల సత్తా చాటాలని మాదిగల ఫెడరేషన్ సంఘం నాయకులు కొనియాడారు మండల కేంద్రమైన చింతకానిలో మాదిగల ఐక్యవేదిక అంబేద్కర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాదిగ ప్రముఖులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రాజకీయాలకు పార్టీలకు అతీతంగా మాదిగలంతా ఐక్యంగా ముందుకెళ్లాలన్నారు రాబోయే ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ ఉన్న ప్రతి చోట అభ్యర్థిని పోటీ చేయాలని ఆ తరహాలో గెలిపించేందుకు మాదిగల అందరూ ఐక్యం కావాలని వారు సూచించారు ఈ మాదిగల ఐక్యవేదిక ప్రతినెల మొదటి వారంలో జరుగుతుందని మండలంలో ఉన్న మాదిగ ప్రజాప్రతినిధులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు తొలుత చింతకాని సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పగిడిపల్లి ఏసు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఉపేందర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీంద్ర , బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దారెల్లి రమేష్ టిఆర్ఎస్ నాయకులు దర్శన సుందర్రావు, ఇన్చార్జి సెర్ఫ్ అధ్యక్షులు శ్యామ్, నవతరం సంస్థ అధ్యక్షులు రమేష్ ఆయా గ్రామాల మాదిగ లు తదితరులు పాల్గొన్నారు.

# మనిషాను సన్మానించిన పలువురు నాయకులు

**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 21 :** ఇటు వలె విడుదలైన ఫలితాల్లో మెడికల్ ఫ్రీ సీటు సాధించిన పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మనీషాను పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు ఆదివారం ఘనంగా సత్కరించారు మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గార్లపాటి సైదులు ఏసుకర్ణ కుమార్తె గార్లపాటి మనీషా అత్యంత ప్రతిభ కనబరిచి మెడికల్ సీట్ తొలి రౌండ్ లోనే దక్కించుకోవడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు ఈ సందర్భంలో పలువురు మాట్లాడుతూ పాతర్ల పాడు గ్రామనికి చెందిన నిరుపేద కు మెడికల్ సీట్ రావడం మా గ్రామానికి ఎంతో గర్వకారణంగా ఉందన్నారు నిత్యం కూలి



పనులకు వెళ్లి జీవన సాగించే ఈ నిరుపేద కుటుంబం ఇంత బాగా చదివించడం చాలా గొప్ప విషయం అన్నారు. సన్మానించిన వారిలో సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు టిఆర్ఎస్ నాయకులు సామనేని అప్పారావు బీఎస్పీ మదిర ఇంచార్జి దారెల్లి రమేష్ నాయకులు పంగ గోపయ్య దారెల్లి సురేష్ చెరుకుపల్లి సుందర్ రావు వైద్యులు అచ్చయ్య,రామకోటయ్య గరికపాటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# దసరా పండుగకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం

## - ఎస్సై పోదిలి వెంకన్న

**బోనకల్, ప్రభాతవార్త :**



దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ పొదిల. వెంకన్న ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సింది.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి.సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండిమీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఆయన తెలిపారు..

# అక్రమ ఇసుక మట్టి తోలకాలపై ఉక్కు పాదం మోపనున్న పోలీస్ శాఖ

## - ఎస్సై పొదిలి వెంకన్న
## - పగడ్బందీగా చెక్పోస్టుల ఏర్పాటు



**బోనకల్, ప్రభాతవార్త :** ఖమ్మం కమిషనర్ సునీల్ దత్తు ఆదేశాలతో బోనకల్ ఎస్సై పొదిల వెంకన్న ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చే ఇసుక మాఫియాను నిరోధించటానికి మండలంలోని చొప్పకట్లపాలెం, మోటమర్రి, వస్థవాయి రోడ్డు మరియు గోవిందాపురం ఏ లో చెక్ పోస్టు ఏర్పాటు చేయడం జరిగింది. ఇసుక, మట్టి అక్రమంగా రవానా చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయి. రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 04 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని వివరించారు.



# అమ్మవారి ఆగమనం

- వైభవంగా జరుగునున్న కనకదుర్గమ్మ వారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు
- ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో అమ్మవారి దర్శనం
- అమ్మవారి సేవలో తరించనున్న పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు





**సారపాక ప్రభాతవార్త :**

బూర్గంపాడు మండలం సారపాక (సాకేతపురి), గాంధీనగర్ లో వెలసియున్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవములు ప్రతి యేడు మాదిరిగానే అత్యంత వైభవంగా జరుగునున్నాయి. దేవాలయం ప్రతిష్ఠ గావించి 23 సంవత్సరాలు జరుపుకొంటున్న శుభసందర్భముగా అత్యంత వైభవోపేతంగా అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు నిర్విహించేందుకు కమిటీ సభ్యులు కంకణ బద్దులయ్యారు. శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఒక్కొక్క రోజు ఒక అలంకారాల్లో అమ్మవారు దర్శనం ఇవ్వనున్నారు. ఈ తరుణంలో సెప్టెంబర్ 22న సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా, 23న గాయత్రి దేవిగా, 24న అన్నపూర్ణాదేవిగా, 25న కాత్యాయనీ దేవిగా, 26న శ్రీ మహాలక్ష్మి దేవిగా, 27న లలితా త్రిపుర సుందరి దేవిగా, 28న మహా చండీ దేవిగా, 29న సరస్వతి దేవి గా, 30న దుర్గాదేవిగా, అక్టోబర్ 1వ తేదీన మహిషాసుర మర్ధిని దేవిగా, 2న రాజరాజేశ్వరి దేవిగా దర్శనమివ్వనున్నారు. అదేవిధంగా సెప్టెంబర్ 26వ తేదీ శుక్రవారం ధనలక్ష్మి అలంకరణ సందర్భంగా సాయంత్రం 6 గంటలకు స్వాముగా కుంకుమ అర్చన పూజ కార్యక్రమాలు, సెప్టెంబర్ 28వ తేదీన ఆదివారం మహా చండీ అలంకారం సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో నిప్పుల గుండం కార్యక్రమం, 29న సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు మూలా నక్షత్రం సందర్భంగా చిన్నారులు సరస్వతి దేవి పూజా కార్యక్రమం, అక్షరాభ్యాసం, 30వ తేదీన మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు దుర్గాష్టమి సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి,సరస్వతి,దుర్గా హోమములు నిర్వహించనున్నారు. అక్టోబర్ రెండవ తేదీన గురువారం సాయంత్రం 4 గంటలకు శమి వృక్ష పూజ, సాయంత్రం 6 గంటలకు రావణాసుర వద, మూడవ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఊరేగింపు నిర్వహించనున్నారు. కాగా ఈ క్రతువులను దేవాలయ అర్చకులు వెల్ది శివ సాయి కుమార్ శర్మ దీక్షపరుడై ఎంతో నియమనిష్టలతో చేపట్టనున్నారు. అదేవిధంగా అమ్మవారి శరనవరాత్రులైన 11 రోజులు అన్న ప్రసాద వితరణ చేయడం విశేషం. అమ్మవారి సేవలో తరించనున్న పలువురు ఉన్నతాధికారులు ప్రముఖులు ఈ సంవత్సరం ఎంతో వైభవంగా జరగనున్న అమ్మవారి మహోత్సవాల్లో పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొననున్నారు. హాజరయ్యే వారి జాబితాను ఇప్పటికే కమిటీ పెద్దలు నిర్ణయించి సంప్రదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ , ఐటిడిఎ పిఓ బి. రాహుల్, భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ వంటి పలువురు ప్రముఖులను ఆహ్వానించనున్నారు.

# నిరు పేద విద్యార్థికి ఖమ్మం లయన్స్ క్లబ్ చేయూత

- డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ల్యాప్ టాప్‌ను నగదు అందజేత

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**



ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు, ప్రముఖ న్యూరో ఫిజిషియన్, ప్రొఫెసర్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థికి అండగా నిలిచారు. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలలో ముందు ఉన్న లయన్స్ క్లబ్ నిర్వహకులు ఆదివారం ఖమ్మం నగరంలో గల కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న బాణోత్ గీతిక అనే నిరుపేద విద్యార్థికి చేయూతను అందించారు. విద్యార్థిని చదువుకు అవసరమయ్యే విధంగా రూ. 40 వేల విలువగల ల్యాప్ ట్యాప్ ను,ఫీజు నిమిత్తం రూ.21,500 నగదును నగరంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఆదివారం విద్యార్థికి అందజేశారు. ల్యాప్ టాప్ ను లయన్ మోతుకూరి మురళీధర్రావు కూతురు బి.మోనిక చె అందించగా నగదును క్లబ్ సభ్యులు సహాకారంతో అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ జగదీష్. సభ్యులు డాక్టర్. ఏ.రాఘవరెడ్డి, మోతుకూరి మురళీధర్రావు, క్లబ్ కార్యదర్శి ఎం. దు నాగేశ్వరరావు, కోశాధికారి ఎన్. కృష్ణమూర్తి, కే. విశ్వేశ్వరరావు, ఏ.గోవర్ధన్రావు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంగా ఎంగిలిపూలు

- బతుకమ్మల వద్ద ఆటాపాటలతో మహిళల సందడి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :** మణుగూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం మహిళలు అనందోత్సాహాల నడుమ ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆటపాటలతో బతుకమ్మల వద్ద మహిళలు సందడి చేశారు. మండలంలోని పీవీకాలనీ, బాంబేకాలనీ, సమితిసింగారం, కూనవరం, ముత్యాలమ్మనగర్, పగిడేరు, చిక్కుడుగుంట, రామానుజవరం, విజయనగరం, మున్సిపాలిటీలోని సుందరయ్యనగర్, గాంధీబొమ్మసెంటర్, పైలెట్‌కాలనీ, శేషగిరినగర్, శివలింగాపురం, బాపనకుంట, కమలాపురం, చినరావిగూడెం గ్రామాల్లో మహిళలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టేలా కొత్తవస్త్రాలు ధరించి బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి ఆయా ప్రాంతాల్లో ఒకదగ్గర పెట్టి బతుకమ్మల వద్ద ఆడిపాడారు. అత్యంత ఉత్సాహంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను నిర్వహించి ఆప్యాయత, అనురాగాల నడుమ బతుకమ్మలను గ్రామాల్లోని చెరువులు, కుంటలు, వాగుల్లో వదిలిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.



# రైతన్నపై ప్రకృతి కన్నెర్ర

- అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న
- రైతులు కంట కన్నీరు
- చేతికొచ్చిన పంట నేలపాలు
- లబోదిబోమంటున్నా రైతన్న



**ఆళ్లపల్లి 21 సెప్టెంబర్ ప్రభాతవార్త:**

చేతికి వచ్చిన పంట ఒక్కసారిగా వర్షం బీభత్సంతో మొక్క జొన్న పంట నేలకొరిగితే ఆ రైతు కంట కన్నీరే తప్ప మిగిలేదేంలేదు వివరాల్లోకెళ్తే మండల కేంద్రంలో శనివారం సాయంత్రం కురిసిన వర్షం బీభత్సవంగా రెండు గంటల పాటు ఎడతెరిపి లేకుండా ఉరుములు మెరుపులతో కూడిన వర్షం రైతన్నకు శాపంగా మారింది రాఘవపురం పంచాయతీ కర్నే గూడెం గ్రామానికి చెందిన గొగ్గెల శ్రీనివాస్ ఆరు కాలం కష్టపడి లక్షల రూపాయలు అప్పుచేసి ఖర్చు పెట్టిన రైతు కాలం కరుణించడంతో మొక్కజొన్న పంట రైతుకు అందిందిలే అనుకున్న సమయంలో ఒక్కసారిగా రెండు గంటల వర్షం బీభత్సంతో ఈ అకాల వర్షం ప్రకృతి వైపరీత్యం రైతును నిండా ముంచింది మొక్కజొన్న నేలకొరిగిపోయింది చివర దశకు ఇంటికి వస్తుందని ఆశపడిన రైతు కంట కన్నీరు పెట్టింది. రైతు కష్టం నేలపాలు అవ్వడంతో పైసా పైసా అప్పు చేసి ఆరుగాలం కష్టపడి కొద్ది రోజులలోనే చివరి దశకు ఇంటికి వస్తుందనుకున్నా మొక్కజొన్న పంట రెండు ఎకరాలు నేల పాలు అవడంతో పంటలు వేసిన రైతన్నలు ఉరుములు మెరుపులతో అకాల వర్షాల వల్ల ఎప్పుడు చేతికొచ్చిన పంటలు నష్టం వాటిల్లుతుందోనని వర్షాలు వస్తేనే భయపడుతున్నారు. ఈ మండలంలో ఎక్కువ శాతం మొక్కజొన్న పంటల మీద ఆధారపడిన రైతులు ఈ అకాల వర్షాల వలన ఇప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. ఈ మొక్క జొన్న పంట నేలకొరిగిన రైతన్నది ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని నష్టపోయిన రైతన్నలకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతన్నలు వాపోతున్నారు

# తీరొక్క పూలతో...తీరుతీరుగా

- అమ్మ కాని అమ్మ బతుకమ్మ
- మొదలైన పూల జాతర
- దారులన్నీ పూల దారులే
- ఇంద్రధనస్సులా వీధులన్నీ వర్ణరంజితం
- తొమ్మిది రోజులు తొమ్మిది తీర్లుగా ధూంధాంగా కొనసాగనున్న వేడుకలు
- ఘనంగా ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :**

తెలంగాణా లో అతిపెద్ద వసంత పండుగ,ప్రకృతి పూల పండుగ బతుకమ్మ పండుగ మండలంలో ఘనంగా ప్రారంభమైంది.సంవత్సరంలో ఎన్ని పండుగలు వచ్చినా ఈ పండుగకు ఇచ్చిన ప్రాధాన్యత ఏ పండుగకు కూడా ఇవ్వరు.దేవాలయంలో దేవుడికి పూజ చేయాలంటే పూలతో చేయాలి.అటువంటి పూలకే పూజ చేసే పండుగ ఈ బతుకమ్మ పండుగ.మహాలయ అమావాస్య(పెత్రామాస)నాడు ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ పండుగ,తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా నిర్వహించే బతుకమ్మ పండుగ తొలి రోజు ఆదివారం తీరొక్క పూలతో తీరు తీరుగా బతుకమ్మలను పేర్చుకొని ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.గ్రామాల్లో తామర ,తంగేడు, గునుగు, బంతి తదితర స్థానికంగా దొరికే పూలతో అందమైన బతుకమ్మలను పేర్చి వాటన్నింటినీ ఒక దగ్గర చేర్చి చుట్టూ చేరి కోలాటాలతో, సాంస్కృతిక సాంప్రదాయ ఆట పాటలతో మహిళలు,యువతులు ఆడి పాడారు.తెలంగాణా సంస్కృతికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అయిన ఈ పూల పండుగలో చిన్న పిల్లల దగ్గరనుండి పండు ముసలివారు వరకు పాటలు పాడుతూ హోరెత్తించారు,బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో...బంగారు బతుకమ్మ ఉయ్యాలో, చిత్తూ చిత్తూ ల బొమ్మ.. శివునీ ముద్దులగుమ్మ..అంటూ ఊరూ వాడా మార్మోగిపోయింది.ప్రతివీధి అందమైన రంగురంగుల బతుకమ్మలతో వర్ణ రంజితమై ఇంద్రధనస్సు తో పోటీ పడింది.ప్రధాన కూడళ్ల వద్ద పెట్టిన బతుకమ్మలు భూమాతను అలంకరించినట్లు కనిపించాయి. ఎప్పుడెప్పుడా తల్లివారింటికి వెళ్ళేది అని ఎదురుచూసిన ఆడపడుచుల రాకతో ప్రతి ఇంటా సందడి వాతావరణం నెలకొంది.మనుమలు,మనుమరాళ్ల రాకతో,పై చదువుల కొరకు ఇంటికి దూరంగా వెళ్ళిన వారందరూ ఇళ్లకు చేరేసరికి పల్లెలన్నీ కళకళలాడాయి.ప్రజలు ఉదయాన్నే ఇల్లువాకిలి శుభ్రపరచుకొని స్థానికంగా ఉండే పురోహితుల దగ్గరకు వెళ్ళి పితృదేవతలకు,తమ పూర్వీకులకు నివేదన చేసి మధ్యాహ్నాం బతుకమ్మలు పేర్చారు.సాయంత్రం ఘనంగా వేడుకలు నిర్వహించుకుని,అమ్మ కానీ అమ్మ బతుకమ్మా దీవించమ్మా అని గౌరమ్మకు సాంప్రదాయ పద్ధతుల్లో పూజలు నిర్వహించి నీళ్లలో వదిలిపెట్టిన తరువాత గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఒకరికొకరు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు.తొలిరోజు జరుపుకున్న ఎంగిలిపూవు బతుకమ్మ వేడుకల్లో ప్రజల్లో ఐక్యతను చాటేలా కులమతాలకు అతీతంగా,సబ్బండ వర్గాలు,తారతమ్య బేధాలు లేకుండా ఘనంగా నిర్వహించారు.ఎంగిలిపూవు బతుకమ్మ తో గ్రామాల్లో మొదలైన సందడి తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ పండుగ తో ముగియనుంది.తొమ్మిది రోజులు తొమ్మిది రకాలుగా ఆడపడుచులు వివిధ రకాల పూలతో వివిధ రకాల నైవేద్యాలతో వేడుకలు జరుపుకోనున్నారు.ఈ తొమ్మిది రోజులు పూల జాతర ను ధూమ్ ధామ్ గా జరుపుకోనున్నారు.ఈ జాతరలో మేము సైతం రెడీ అంటూ పూలన్నీ సింగిడి పరుచుకున్నట్లు ధరణి పై విరబూస్తున్నాయి.కుంటలు చెరువులు బతుకమ్మలను అక్కున చేర్చుకోవడానికి నిండుగా ఉన్నాయి.గ్రామాల్లో సాయంత్రం వద్దనుండి అర్ధరాత్రి వరకు కోలాట పాటలతో,సాంప్రదాయ, సాంస్కృతిక నృత్యాలతో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు క్రిక్కిరిసిపోన్నాయి.దీనికి తోడు సోమవారం నుండి దేవీ నవరాత్రులు ప్రారంభం కానున్నాయి.నిర్వాహకులు ఇప్పటికే దేవీ నవరాత్రులు నిర్వహించటం కోసం మండపాలను సిద్ధం చేశారు.విజయ దశమి వరకు ఫుల్ జోష్ తో పల్లెలు పులకరించబోనున్నాయి.



# ఖమ్మం కథలకు కాణాచి

**- డా.సంగిశెట్టి శ్రీనివాస్**

**ఖమ్మం కల్చరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**



తెలంగాణ తెలుగు ప్రత్యేకమైనదని, ఖమ్మం కథలకు కాణాచి అని ప్రముఖ తెలంగాణ సాహిత్య చరిత్ర పరిశోధకులు, విమర్శకులు డా.సంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం నాడు ఖమ్మం లో వేదిక హాల్లో జరిగిన ఖమ్మం స్ఫూర్తి కథా తెలంగాణం సంస్థ ఆధ్వర్యంలో కందిలి తెలంగాణ కథలు సంకలనాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయనమాట్లాడారు. తెలంగాణ కథ చారిత్రక వర్తమాన సామాజిక సాంస్కృతిక అస్తిత్వ స్పృహ తో ఆలోచనాత్మకంగా కథలు వస్తున్నాయన్నారు. 11మంది కథకులు రాసిన కథా సంకలనం విభిన్నమైన కథాంశాలతో ఉందన్నారు. ఖమ్మం కథకులైన తాళ్లూరి రామస్వామి, కవిరాజు మూర్తి, జాతశ్రీ లాంటి కథకుల వారసత్వం ఉందన్నారు. వారి కథల్ని కూడా ప్రచురించాలని సూచించారు. అనంతరం ప్రముఖ కవి కథకులు వంశీ క్రృష్ణ కందిలి కథల్ని విశ్లేషిస్తూ తెలంగాణ కథకి కందిలి దారీ దీపం గా నిలుస్తుందని తెలిపారు. ఆదివాసీలజీవితం, భారతదేశ సామాజిక ముఖచిత్రణ, జీవితాన్ని గెలవడం ఎలా అనే అంశాలపై ఈ సంకలనం లో కథలున్నాయని విశ్లేషించారు. కథా చర్చ లో భాగం గా ప్రముఖ సాహిత్య సామాజిక విశ్లేషకులు ఎన్.వేణుగోపాల్ తెలంగాణ గతంవర్తమానం, భవిష్యత్తుఅనే అంశంపై మాట్లాడుతూ తెలంగాణ కథ ప్రాదేశికమైనదని, పుట్టుక, జనజీవనం, నుడికారం ప్రామాణికం కావాలని అన్నారు. 120 సంవత్సరాల తెలంగాణ సమకాలీన అట్టడుగు జీవితాలను చిత్రించినదని వెల్లడించారు. సంగిశెట్టి శ్రీనివాస్, తెలంగాణ కథ నేపథ్యం, పెద్దింటి అశోక్ కుమార్, తెలంగాణ సినిమా ,జూపాక సుభద్ర, తెలంగాణ దళిత స్త్రీల కథలు, సిద్దెంకి యాదగిరి, తెలంగాణ కథలు స్కైబాబ ముస్లిం కథల గురించి జరిగినచర్చలో పాల్గొన్నారు. తొలుత కవి, విమర్శకులు కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండలి సభ్యులు కథా సంకలన సంపాదకులు ప్రసేన్ స్వాగతం పలికారు. కథాసంకలన ప్రచురణ నేపథ్యాన్ని, లక్ష్యాన్ని, భవిష్యత్తు కార్యాచరణని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందిలి కథా సంకలనం సంపాదకులు ధరణికోట రమేష్ కుమార్, సీతారాం, రవిమారుత్, ఖమ్మం కవులు ఇబ్రహీం నిర్గుణ్, మువ్వా జయశ్రీ, తోటి సుభాషిణి, షఫీ, సంకలన కథకులు, కవులు సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నగర కమిటి ఎన్నిక

**ఖమ్మం సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, నగరశాఖ, నూతన కమిటిని జిల్లా శాఖ కార్యాలయం లో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో ఖమ్మం నగరములోని వివిధ శాఖలలో పనిచేయుచున్నా నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా అధ్యక్షులు జి.బిక్కు , సహాయ ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి పి.వెంకటరమణ వ్యవహరించారురు. నగర అధ్యక్షులుగా వి.కనకారావు, బి.సైదులు ఉపాధ్యక్షులు 1, కె. రాంప్రసాద్ ఉపాధ్యక్షులు 2, జి.రాంబాబు కార్యదర్శి గా, గౌస్ పాషా సహాయ కార్యదర్శి1 కె.వరలక్ష్మి సహాయ కార్యదర్శి2, యస్.కె. జానిమియా కోశాధికారి, అదేవిధంగా జి.నాగేశ్వర రావు ప్రచార కార్యదర్శి 1, పి.సుధాకర్ ప్రచార కార్యదర్శి 2లను ఎన్నిక కాగా, కార్యవర్గ సభ్యులుగా యస్.కె. జయనాబీ, యస్.ఉపేందర్, యస్.ప్రమోద్ కుమార్, బి. వెంకటరత్నం, వి.వనజ, పి.భాగ్య లక్ష్మి, ఆర్. దుర్గా రావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ పదవి కాలం మూడు సంవత్సరములు పదవిలో వన్ శాఖ అని ఉన్నారు.

# ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు

**- గోడ పత్రిక అవిష్కరణ**

**ఖమ్మం గాంధీచౌక్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**



వచ్చే నెల 12న ఖమ్మం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే లాఫ్టర్ యోగ జాతీయ సదస్సు గోడ పత్రిక ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ లో కార్యవర్గంచే గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణ మంత్రులు ప్రపంచ లాఫ్టర్ యోగా గురు డాక్టర్ మదన్ కటార్య ఇంకా ఇతర యోగా ప్రముఖులు హాజరవుతారని జాతీయస్థాయి లాఫ్టర్ యోగ ఉచిత శిక్షణ సాధన కేంద్రం వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ ఖమ్మం ఖమ్మం లోగో, 2026, క్యాలెండర్ డైలీ ఆవిష్కరణలు ఉంటాయని, ఈ కార్యక్రమానికి వేలాదిగా హాజరుకావాలని లాఫ్టర్ యోగ సొసైటీ జాతీయ చైర్మన్ తెలంగాణ యోగ సంఘ రాష్ట్ర అధ్యక్ష సేవక్ మరికంటి వెంకట్, యోగ విద్యను పీజీ నుంచి కేజీ వరకు పాఠ్యాంశంగా పెట్టాలని హైకోర్టులో ఫీల్ దాఖలు చేసిన అడ్వకేట్ తెలియజేశారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షులు చిన్న కృష్ణారావు, మెంతుల శ్రీశైలం , తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో మేయర్ నీరజ

**- కోలాటంతో సందడి**

**ఖమ్మం, సెప్టెంబర్ 20 (ప్రభాతవార్త):**





బతుకమ్మ పండుగ సందడి ఖమ్మం నగరంలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ వేడుకల్లో భాగంగా నగర మేయర్ పునుకుల నీరజ రోటరీ నగర్ పర్ణశాల గుడిలో మహిళలతో కలిసి బతుకమ్మ నృత్యం, కోలాటాల్లో పాల్గొని పండుగకు మరింత ఆభరణంగా నిలిచారు. మహిళలతో కలిసి పాటలు పాడుతూ, కోలాటంలో అడుగులు వేయడంతో అక్కడి వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. అనంతరం పర్ణశాల ఆంజనేయ స్వామి గుడిని దర్శించుకున్న మేయర్, ఆలయ పురోహితుల నుంచి ఆశీర్వాదాలు తీసుకుని తీర్థప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చావ నారాయణ, దేవస్థాన ఈవో వి.వి. నరసింహారావు మేయర్ నీరజను సత్కరించి శాలువా కప్పారు. స్థానిక మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.

# త్రివేణిలో ఎంగిలి బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఎంగిలి బతుకమ్మ సంబరాలు అంబురాన్ని అంటాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి బతుకమ్మ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు. ఈ పూల పండగ ప్రతి ఒక్కరి ఇళ్లలో సుఖసంతోషాలు ఉండాలని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ అమ్మవారికి నైవేద్యంగా పితృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారని అన్నారు .ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హార్వెస్ట్‌లో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**






హార్వెస్ట్ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను మామిడి తోరణాలు, బంతిపూలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అందమైన పూలతో పేర్చిన బతుకమ్మలను పాఠశాల మైదానంలో ఉంచగా, ఆ ప్రాంగణం రంగురంగుల పూలతో ముస్తాబైంది. ఈ వేడుకలకు హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి. రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతిరెడ్డి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక. ఇది స్త్రీల ఆరాధన పండుగ, ప్రకృతిని గౌరవించే ఆచారం. పూలతో పేర్చిన బతుకమ్మ జీవనోత్సవానికి ప్రతీక, స్త్రీలు సమూహంగా చేరి పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సామాజిక ఐక్యతను పెంపొందిస్తారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను ప్రతి ఏడాది హార్వెస్ట్ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరి హెచ్.ఎమ్. మానస , ఇంచార్జెస్ స్నేహ, శ్యామల మహిళా ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

## మహనీయులు కొండాలక్ష్మణ్ బాపూజీ

**-పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య**




**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :**

మణుగూరు మండలంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన మహోన్నతమైన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలంగాణ కోసం మంత్రి పదవి సైతం త్యాగం చేశారని ఆయన గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అయన్ను ఆదర్శంగా తీసుకుని అడుగు జాడల్లో నడవాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కోట శ్రీనివాస్, వర్కింగ్ ప్రసిడెంట్ రుద్ర నాగరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి నాగేశ్వరరావు, సిరిపురం వెంకటేశ్వరరావు, ఎర్రం రత్నాకర్, తాటి సత్యనారాయణ, గోదారి రాజేశ్వరరావు, కొరివి బసవయ్య, వెన్నం సత్యనారాయణ, పి.కృష్ణ, సీహెచ్ మల్లేష్, జి.శ్రీనివాస్, జాగిరపు కనకయ్య, ఆమంజి ప్రసాద్, దాసరి అనిల్‌కుమార్, పద్మశాలీల బంధువులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రత్యేక పూజలు నిర్వహించిన తుళ్లూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**



దక్షిణకాశి చింతిర్యాల శివాలయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కొత్తగా నిర్మిస్తున్న కల్యాణ మండపం పనులను పర్యవేక్షించారు,పుష్కర ఘాట్ స్థలం లో మెట్లను నిర్మించడానికి కేటాయించిన స్థలాలను పరిశీలించారు అనంతరం భక్తులతో ముచ్చటించి త్వరలోనే బి.టి రోడ్డును నిర్మించే విధంగా రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొంగులేటి శీనన్న కమిటీ మండల కన్వీనర్ మూత్తినేని శ్రీనివాస్,మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ షరీఫుద్దీన్,గొల్లగూడెం మాజీ ఎంపీటీసీ ఎనిక రవి బాబు,సీనియర్ నాయకులు యక్కటి పున్నరెడ్డి,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులుసంతపురి సతీష్ కుమార్,యక్కటి పుల్లారెడ్డి, సూదిరెడ్డి మాధవ రెడ్డి,దినసరపు, ప్రసాద్ రెడ్డి,రావుల పల్లి, వెంకటనర్సయ్య,ఐతం వంశీ, నాగుల శివ, అమ్మ నాగ నారాయణిఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఆదివాసీ మహార్యాలీ జయప్రదం చేయాలి

**- ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :**

లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఈ నెల 24న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో తలపెట్టిన ఆదివాసీ మహార్యాలీని జయప్రదం చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోలం హరిశంకర్ కోరారు. ఆయన ఆదివారం మణుగూరులో ప్రచార కరపత్రాలను మహిళలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 24న తలపెట్టిన మహార్యాలీలో ఆదివాసీ ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాగబోయిన శ్రీను, మహిళ కార్యదర్శి చింతం చంద్రకళ, సోలం సుమలత, వెంకటరమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు**



***మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :***

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఓపెన్ కాస్టుల్లోని ఓబీ కంపెనీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని మణుగూరు రేణుక అక్షర మహిళ మండలి సభ్యులు కోరారు. ఆదివారం స్థానిక మహిళ మండలి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా మణుగూరు ఓసీలో నూతనంగా ఓబీ పనులు దక్కించుకున్న గౌరవ్ కంపెనీలో స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, పక్క రాష్ట్రాల నుండి తీసుకువస్తే సహించేది లేదని, స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎండీ షబానా, పూనెం సరోజా, కోరి శ్యామలా, రెడ్డెబోయిన రేణుక, సుజాత, వసంత, సౌజన్య, శైలజాలు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్ల శ్రమకు దక్కిన ప్రతిఫలం

**- టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :**

సింగరేణి సంస్థ కొత్తగూడెం రీజియన్ స్థాయిలో పరీక్షలు నిర్వహించి తుది ఫలితాలు విడుదల చేయడంతో మణుగూరు ఏరియాలో 93 మంది ఈపీ ఆపరేటర్ల సీ గ్రేడ్ అర్హత సాధించడం అభినందనీయం అని, వారి శ్రమకుదగ్గ ఫలితం దక్కిందని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ నెల 3,4,5 తేదీల్లో సింగరేణి సంస్థ యాజమాన్యం కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఖాళీగా ఉన్న 115 ఈపీ ఆపరేటర్ల సీ గ్రేడ్ ఎక్స్‌కావేషన్ పోస్టుల భర్తీ కోసం డీ గ్రేడ్ ఈపీ ఆపరేటర్లను గుర్తించి ఏరియాలో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించిందన్నారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ వేడుకలపై నిఘా

**- స్వయంగా పర్యవేక్షించిన సిఐ అశోక్ రెడ్డి**



**అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :** అశ్వాపురం మండలంలో గ్రామాలలో జరుగుతున్న వేడుకల పై నిఘా నేత్రం కన్నువేసింది. అశ్వాపురం సిఐ గూడా అశోక్ రెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. బతుకమ్మ ఘాట్ లను పరిశీలించారు. ప్రమాదాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

## ఐకమత్యంతో బతుకమ్మ పండుగను జరుపుకోవాలి

**- ఇ బయ్యారం ఎస్ఐ సురేష్**

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**




రాష్ట్రవ్యాప్తంగా చిన్న,పెద్ద అని తేడా లేకుండా మహిళలందరూ జరుపుకునే పూల పండుగ బతుకమ్మ (దసరా) అని,తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాల ప్రతీక బతుకమ్మ పండుగ అని ఇ బయ్యారం ఎస్సై సురేష్ అన్నారు.బతుకమ్మ పండుగ మొదటి రోజు ఆదివారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ - స్త్రీశక్తిని ప్రతిబింబించే వేడుక అన్నారు.కుటుంబ సమేతంగా ఆనందోత్సాహాలతో బతుకమ్మ జరుపుకోవాలన్నారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ప్రతిఒక్కరు ఐకమత్యంతో బతుకమ్మ పండుగ జరుపుకోవాలని అయన కోరారు.

## ఈ నెల 28న ఛలో భద్రాచలం జయప్రదం చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21 :**

ఈ నెల 28న లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో భద్రాచలం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు పట్టణంలో ఆదివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఛలో భద్రాచలం ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంఘాల నేతలు మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితాలో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లంబాడీలు వలస వచ్చి ఆదివాసీల ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలను కొల్లగొడుతున్నారని అన్నారు. ఈ నెల 28న జరిగే ఆదివాసీల బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ఆదివాసీలు తరలిరావాలని పిలుపు ఇచ్చారు. ఆదివాసీ ఎమ్మెల్యేలను, ఆదివాసీలను ఎవరైనా బెదిరిస్తే ఊరుకోమన్నారు. ఇటీవల భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ బాబురావులు ఎస్టీ జాబితాలో లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో కేసు వేయడం జరిగిందని, వారికి మద్దతుగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల వ్యాప్తంగా ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు

**పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 21:**

పువ్వులను దైవంగా పూజించే బతుకమ్మ సంబురాలు మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో మహిళలు,యువతులు ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా భాద్రప్రద అమావాస్య అనగా మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ సంబరాలు ప్రారంభమయ్యాయి. చిన్న పెద్ద అనే తేడా లేకుండా జానపద గీతాలతో ఆడుతూ పాడుతూ గ్రామాల్లో ఆలయాల వద్ద ప్రధాన కూడలిలో బతుకమ్మ గద్దెలను ఏర్పాటు చేసి పూల పండుగను మహిళలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మను కోలుస్తూ పూజలు నిర్వహించారు.

# కన్వీ నేయన్స్ డ్రైవర్ల సమ్మెను జయప్రదం చేయండి: టియుసిఐ

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



ఇల్లందు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ అనుబంధం ఆధ్వర్యంలో ఆదివారం డ్రైవర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, టి యు సి ఐ ఇల్లందు ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి కొత్తపల్లి రఘు పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు డివిజన్ సింగరేణి అద్దె వాహనాల డ్రైవర్ల ప్రతినెల జీవితంలో కట్ చేసిన డబ్బులు సీఎం పిఎఫ్ ఎకౌంట్లో జమ కాలేదు, కే ఓసి జెకె 5ఓసి ఇల్లందు జిఎం ఆఫీస్ తదితర డిపార్ట్మెంటులలో సుమారు 80 మంది డ్రైవర్లు పనిచేస్తున్నారు. ఈ కార్మికుల పైసలు సీఎం పిఎఫ్ అకౌంట్ లో లేకపోవడం వలన కార్మికులు ఆందోళన చెందుతున్నారని వారన్నారు. ఈ డబ్బులకు గ్యారెంటీ ఎవరు కార్మికులు అతి తక్కువ వేతనలతో పనిచేసి కొంత సొమ్మును సీఎం పిఎఫ్ కట్ చేసుకుని వారు దిగిపోయినంక ఉపయోగపడుతుందని ఆశపడ్డ డ్రైవర్లకు సీఎం పీఎఫ్ అకౌంట్ లో లేకపోవడం వలన ఈ డబ్బులు ఎటుపోయాయని అని వారన్నారు రేపు డ్రైవర్లు సీఎం పిఎఫ్ లెక్కలు తెలియజేయాలని నిరసన తెలియజేస్తున్నారని వారన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు భూక్యా రాజేష్, వెంకన్న గోపి ఉట్ల రాజేష్, గుమ్మడి శివ, మహేష్ వెంకట్, కారంగుల రాజేష్, ప్రసాద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పూలవనాన్ని తలపించిన బతుకమ్మలు

- ఆనందోత్సవాలతో ఎంగిలి పూల బతుకమ్మ ప్రారంభం
- భక్తి శ్రద్ధలతో బతుకమ్మ వేడుకలు
- వాడవాడలో మారుమ్రోగిన బతుకమ్మ పాటలు

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**





తెలంగాణ పల్లెల్లని ప్రతి ఒక్క ఆడపడుచు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసే బతుకమ్మ పండుగ రానే వచ్చింది. యువతులు ముత్తైదువులు ఆడుతూ పాడుతూ చూపరులను అలరించే అరుదైన వేడుక ఈ బతుకమ్మ పండుగ, మహాలయ అమావాస్యతో ప్రారంభమై తొమ్మిది రోజుల పాటు వైభవంగా సాగే ఈ పండుగ ఆదివారం ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైంది. జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. భక్తి శ్రద్ధలతో కోలాహంగా జరుగుతున్నాయి. సాయంత్రం భారీ వర్షం కారణంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలకు ఆటంకం ఏర్పడిందీ వర్షం తగ్గిన తర్వాత ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మలతో హాజరై ఆటపాటల్లో మునిగితేలేరు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి అందులో పసుపు ముద్ద లేదా గుమ్మడి పేల కిల్లాగ్రాన్ని గౌరమ్మ ప్రతి రూపంగా ప్రతిష్ఠించి బతుకమ్మకు ప్రత్యేక పూజలు జరిపి ఆడపడుచులంతా దేవాలయాలు, ప్రత్యేక కూడలిలో ఆటపాటలతో బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఖమ్మం నగరంలో బతుకమ్మ పాటలతో మారుమోగిపోయింది. ఆకర్షణీయమైన బతుకమ్మలు పూలవనాన్ని తలపించాయి. వాడవాడల్లో ఉయ్యాల పాటలు, కోలాటాలతో ఆడపడుచులు ఆడిపాడారు. గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం,స్థానిక రిక్కాబజార్ సెంటర్. టిఆర్ఎస్ కార్యాలయం, రోటరినగర్, ఇందిరానగర్, శ్రీనివాసనగర్. ఖానపుర , బల్లేపల్లి, గట్టయ్య సెంటర్, గాంధీచౌక్, శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ దేవాలయం, గాంధీనగర్, పిఎస్రోడ్, సారధీనగర్, మోతీనగర్, రాపర్తి నగర్, మామిళ్ళగూడెం, బూరన్పురం, జలగంనగర్, నాయుడుపేట .ఆర్టిసి కాలనీ తదితర వాడల్లో ఎంగిలి పూల బతుకమ్మను ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. మెట్టినింటి నుండి పుట్టినింటికి వచ్చిన ఆడపడుచులు. స్నేహితురాల్లు, బంధువులు ఒక్కచోట కలుసుకోని పట్టరాని ఆనందంతో ముచ్చటించుకోని బతుకమ్మ ఆటపాటల్లో నిమగ్నమయ్యారు. డప్పు చప్పులు, కోలాటాలు, బతుకమ్మ పాటలకు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ నృత్యం చేయడం అలరించింది. గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి దేవాలయం విజయనగర్ కాలనీ శిరిడి సాయిబాబా మందిరంలో బతుకమ్మలతో నిండిపోయింది. బతుకమ్మ డిజె పాటలతో ఉర్రూతలుగించారు. అనంతరం బతుకమ్మలను నిమజ్జనం చేసి, తాము తెచ్చుకున్న నైవేద్యం నువ్వులు, బియ్యం పిండి ఫలహారాలను పంచుకుని ఆరగించారు. ఖమ్మం 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ప్రాంగణంలో తొలి రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి . పెద్ద ఎత్తున మహిళలు హాజరై బతుకమ్మలతో ఆడి పాడి కోలాటాలతో నృత్యం చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయం చైర్మన్ ఫణిభట్ల రాజలింగయ్య శాస్త్రి , సహాయ కార్యదర్శి చంద్ర వీరభద్రరావు , కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ , మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్ , మహిళలు గిరిజ , అహల్య , జ్యోతి , శ్రావణి , భావన , ఉష , సునంద గుంటుమల్లేశర స్వామి దేవాలయం ఈవో కోటేశ్వరావు, దేవాలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు



# బతుకమ్మలు ఆడి నిరసన తెలియజేసిన డైల్ వెజ్ వర్కర్లు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**



తెలంగాణ ఆశ్రమ పాఠశాలల డైల్ వెజ్ వర్కర్ల యూనియన్స్, జేఏసీ ఆధ్వర్యంలో డైల్ వెజ్ వర్కర్ల సమ్మె 10 వ రోజు భాగంగా లక్ష్మీనగరం ఆశ్రమ పాఠశాల ఎదుట దుమ్ముగూడెం మండలంలో ఉన్న వర్కర్స్ అందరు కలిసి బతుకమ్మలు ఆడి ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శిజేఏసీ జిల్లా నాయకులు హీరాలాల్ సీఐటీయూ మండల నాయకులు కొమరం చంటి మాట్లాడుతూ డైల్ వెజ్ వర్కర్స్ పది రోజులు పాటు సమ్మె చేస్తున్నప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటు అని పండగ పూట అందరూ పిల్లాపాపలతో సంతోషంగా కుటుంబాలు గడుపుతుంటే డైల్ వెజ్ వర్కర్లకు మాత్రం నాలుగు నెలల నుంచి జీతాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పస్తులు ఉంచుతుందని, ఒకపక్క నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే గిరిజన విద్యార్థులకు భోజనం వండి పెట్టె వర్కర్లకు మాత్రం జీతాల తగ్గించే జివో నెంబర్ 64 తీసుకొచ్చి జీతాలు తగ్గించే ప్రయత్నం చేస్తుందని, ఈ జీవో ను రద్దు చెయ్యాలని జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం 26,800 జీతం ఇవ్వాలని అప్పులు తెచ్చి కుటుంబాలును పోసిస్తున్నరాని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి గిరిజన ఎమ్మెల్యేలు గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న డైల్ వెజ్ వర్కర్స్ సమస్యలు పై చొరవ తీసుకోని మా న్యాయమైనడిమాండ్స్ పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్మిక సంఘం కార్యదర్శి మర్మం. చంద్రయ్య,జేఏసీ మండల్ కమిటీ సభ్యులు సమ్మక్క, మల్లమ్మ రాధ, పరమేష్,సత్యనారాయణ,వీరభద్రం, బుర్రయ్య,మంగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# కారుణ్య నియామకాల కొరకు ఇంటర్వ్యూ

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**



జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కోసం మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసులకు జి.యం కార్యాలయం లో ఇంటర్వ్యూల్ నిర్వహ్హించారు. ఈ సందర్భముగా యస్ ఓ టూ జి.యం రామస్వామి, డి.జి.యం.(పర్సనల్) అజ్మీర తుకారాం మాట్లాడుతూ, ఇల్లందు ఏరియా ఏరియా వర్క్ షాప్ మరియు సెక్యూరిటీ డిపార్ట్మెంట్ నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్,డెత్ అయిన ఉద్యోగుల వారసులకు వారి కుటుంబ సభ్యుల, పెద్దల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత వారిని ఏక మొత్తంలో డబ్బు తీసుకునే వారిని డబ్బులు ఇప్పించే విధంగా అలాగే ఉద్యోగం కోసం వెళ్లే వారికి వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం ఏరియా వర్క్ షాప్ నాగరాజు నాయక్, డి.జి.యం (యఫ్ ఏ) మధు బాబు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వి.అంజిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ వి.అజయ్, అపర్ణ, కే.రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు పరిరక్షణకై ఈ నెల 25న జిఎం కార్యాలయం ముందు ధర్నా


**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:**

సింగరేణి సిరులకు పుట్టిల్లు బొగ్గుట్ట (ఇల్లందు)పరిరక్షణకై సెప్టెంబర్ 25న ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయం ముందు ఐ ఎఫ్ టి యు నిర్వహించే ధర్నాను కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఎస్ సి సి డబ్ల్యూ యు)రాష్ట్ర అధ్యక్షులు ఎండి. రాసుద్దీన్ పిలుపునిచ్చారు. ఆదివారం ఇల్లెందులో గల 24ఏరియా,జెకె సివిల్,మున్సిపాలిటీ, హమాలి కార్మికుల అడ్డాల వద్ద కరపత్రాల ద్వారా నిర్వహించిన ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు.బొగ్గుట్టగా పేరొందిన ఇల్లెందులో ఒకనాడు 20బొగ్గు బావులతో 25వేల మంది కార్మికులు పని చేసిన ఇల్లందులో నేడు 550 మందికి దిగజార్చారని అన్నారు.రైల్వే సైడింగ్,సేల్ పీకింగ్,బెల్ట్ క్లీనింగ్,కాటా,హౌస్ కీపింగ్, ట్రాన్స్పోర్ట్,కోల్ లారీలు తదితర కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.బొగ్గు నాణ్యత లేదనే పేరుతో స్థానిక సింగరేణి అధికారులు బొగ్గుట్టను బొందలగడ్డగామారుస్తున్నారని విమర్శించారు.నూతన భూగర్భ గనుల ద్వారా ఇల్లెందునుబ్రతికించుకోవచ్చని అన్నారు.ఇల్లందు బొగ్గుపై అధికారులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని అన్నారు.వార్షిక లాభాల్లో పర్మినెంట్ కార్మికులకు 40 , కాంట్రాక్ట్ కార్మికులకు 10 బోనస్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎస్సిసిడబ్ల్యూయు) కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్మెంట్ల కార్మికులు పాల్గొన్నారు.



## బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన కమీషనర్ నాగరాజు

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
దసరా ఉత్సవాలలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో



జరుగు బతుకమ్మ వేడుకలకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆదివారం పట్టణంలోని దొంతికుంట, కోనేరు చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో చెరువుల వద్ద చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేస్తున్నారు. వీటిని పట్టణ మున్సిపల్ కమీషనర్ నాగరాజు పరిశీలించి పలు సూచనలు చేశారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు.

## చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**





హైదరాబాద్‌లోని పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నియోజకవర్గానికి చెందిన వారిని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం పరామర్శించారు. దమ్మపేట మండలంలోని వడ్లగూడెం గ్రామానికి చెందిన రాంబాబు, ములకలపల్లి మండలానికి చెందిన శ్రీనివాస్‌లు కేర్, అపోలో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతుండగా వారిని జారె పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఎమ్మెల్యే జారె సూచించారు.

## లంబాడీల ఆత్మగౌరవ సభ కరపత్రాల ఆవిష్కరణ

**గంగారం సెప్టెంబర్ 21 ప్రభాతవా**
మండలంలోని జంగాలపల్లి లో ఈనెల 28న మానుకోటలో జరిగే లంబాడీల రిజర్వేషన్ పరిరక్షణ ర్యాలీ ఆత్మగౌరవ సభ కరపత్రాలను



ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ వైస్ చైర్మన్ గుగులోతు కిషన్, కన్వీనర్ బోడ రమేష్ లు మాట్లాడుతూ సభకు లంబాడి సోదరులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు బిక్షపతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజవాత్ వాసు, సంతోష్, హతిరం, భూక్య రవీందర్ ,బాణోత్ రసవి,బాలాజీ ,లాలూ, శంకర్ రాము,వెంకన్న,దేవేందర్,శివరాం పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగ ఎంగిలి పూల బతుకమ్మ

**గంగారం సెప్టెంబర్ 21 ప్రభాతవా**
గ్తంగారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో తొమ్మిది రోజులు



నిర్వహించే బతుకమ్మ పండుగ సందర్భంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మను ఆ ఆ గ్రామ ఆడపడుచులు తీరొక్క పూవుతో బతుకమ్మలు పేర్చి డప్పు చప్పుళ్లతో బతుకమ్మలను ప్రదనకుడాలికి చేర్చి,చిన్న పెద్ద తేడాలేకుండా మహిళ ఆడపడుచులు కోలాటలతో నృత్యాలు చేస్తూ ఎంగిలి పూల బతుకమ్మ ను అంగరంగ వైభవంగా నిర్వహించారు

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

**కేసముద్రం, సెప్టెంబర్ 21, ప్రభాతవా**
మ్తండలంలోని పలు గ్రామాల్లో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆడపడుచులు తీరొక్క పువ్వులతో బతుకమ్మలు పేర్చి డప్పు డీజే చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ కోలాటాలు వేసుకుంటూ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవమైన, బతుకమ్మ పండుగను చిన్నలు పెద్దలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.




## ఎమ్మెల్యే కార్యాలయం వద్ద దినసరి కార్మికుల నిరసన

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
హాస్టల్, ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికులు అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ క్యాంప్



కార్యాలయం వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పీట్టిన అర్జున్, రైతు సంఘం జిల్లా నాయకుడు దొడ్డ లక్షీ మ్రనారాయణ, జేఏసీ నాయకులు బయట నాగేశ్వరరావు మాట్లాడుతూ వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కార్మికుల సమ్మె పదో రోజుకు చేరుకుందని, రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యల్ల వీడి జేఏసీ నాయకులతో చర్చలు జరపడానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. 64 జీవో రద్దుచేసి పాత పద్ధతిలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివా సరావు, సిఐటియు మండల నాయకులు మురారి రఘు, యూనియన్ నాయకులు బత్తుల శ్రీను, వెంకన్న, ఆదిలక్షి మ్, అప్పారావు, బుచ్చన్న, కారం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బంధువుల ఇళ్లకు వెళ్తున్నారా !

### పోలీసులకు సమాచార ఇవ్వండి

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :**
దసరా సెలవులకు బంధువుల ఇళ్లకు వెళ్లేవారు దమ్మపేట పోలీస్ స్టేషన్లో సమాచారము ఇవ్వాలని మండల ప్రజలకు ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. దసరా సెలవులకు ఇంటికి తాళం వేసి బంధువులకు వెళ్లే వారు ఇంటి యొక్క సమాచారాన్ని పోలీస్ స్టేషన్ నందు తెలియజేయాలని ఇట్టి ఇండ్ల వద్ద పాయింట్ బుక్కులు ఓపెన్ చేసి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీని వలన ఎటువంటి దొంగతనాలు జరగకుండా నిరోధించవచ్చని మండల ప్రజలందరూ సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ఎవరైనా విగ్రహాల ఏర్పాటు చేస్తే తప్పకుండా పోలీస్ వారు అనుమతి తీసుకోవాలని ఆయన కోరారు.

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట నియోజకవర్గ ఆడపడుచులందరికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం ఓ ప్రకటనలో బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్లెకు కొత్త అందాన్ని తీసుకువచ్చే పూల పండుగ బతుకమ్మ పండుగ తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడపడుచులంతా ఓ చోట చేరి ఆటపాటలతో ఆనందంగా జరుపుకొని తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడపడుచులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ పకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత



వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ, ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగిసే పండుగను ఆడబిడ్డలంతా ఒక దగ్గరికి చేరి పిల్ల పాపలతో కుటుంబ సభ్యులంతా ఆనందిస్తూ ఆనందోత్సాహాల మధ్య ఆటపాటలతో ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని ఎమ్మెల్యే జారే ఆ ది న ా ం ా య ్ ు ణ ఆకాంక్షి ంచారు.

## బిర్రం ఆధ్వర్యంలో విద్యార్థికి సన్మానం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:**
మండలంలోని వినాయకపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి మెడికల్ సీట్ సాధించడంతో ఆదివారం గ్రామంలో బిఆర్ఎస్ సీనియర్ లీడర్ బిర్రం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామంలో పుట్టి పెరిగిన పెంబుల ప్రసాద్ కుమారుడు సాయి వర్ధన్ ఒక నిరుపేద దళిత బాలుడు తన కృషి పట్టుదలతో స్టేట్ ర్యాంక్ 5186 ఆల్ ఇండియా ర్యాంక్ 223389 సాధించాడు. మహబూబాబాద్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ లో ఎంబిబిఎస్ సీటు సాధించడం్క గొప్పవిషయమని అన్నారు. ఈ క్రమంలో సాయి వర్ధన్‌కి శాలువా కపి సన్మానించారు. ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పల మురళి, బేతి రాజశేఖర్, దిద్ది వీరబాబు, అచ్చే నాగేంద్రరావు, ఉప్పల ప్రసాద్, రొయ్యల సత్యనారాయణ, చెరుకు మోహన్, సింగళదేవి దుర్గారావు, పోకల సాయి, శివరాసి వెంకన్న. రెడ్డి సీతయ్య, బిర్రం ఉదయ్, ఉప్పల నాగు, ఉప్పల సుదర్శన్ రావు, నల్లపు వెంకటరమణ. ఎపుగంటి నాగేశ్వరావు. బిర్రం సాయి. బత్తుల తిరుమలేష్. వినకోట శ్రీను. రామినేని సురే తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## విద్యుత్తు త్రాగునీరు పారిశుధ్యం పై దృష్టి సారించాలి

*కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త*

దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కోట మైసమ్మ జాతరను వివిధ శాఖలు అధికారులు పంచాయతీల సమన్వయంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా జాతర ఏర్పాట్లు ఉండాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండలం ఉసిరికాయల పల్లి పంచాయతీ కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో గల శాంతి భవన్ యందు ఆదివారం వివిధ శాఖలకు సంబంధించి అధికారులు అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోట మైసమ్మ అమ్మవారి శరన్నవరాత్ర మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఈవో వేణుగోపాలచార్యులు చైర్మన్ పట్టాభి రామారావు వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి ఈ. సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో అందరూ శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే జాతర ఉత్సవాల కంటే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా దృష్టి



సారించాలన్నారు. ప్రధానంగా జాతర జరిగే సమయాల్లో దాదాపు 100 గ్రామాల నుండి వచ్చే ప్రజలకు అమ్మవారి దర్శనం అందేలా చూడాల్సిన బాధ్యత అన్ని శాఖలపై ఉందన్నారు. విద్యుత్తు త్రాగునీరు పారిశుధ్యం వంటి అంశాలపై ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షి ంచి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. రహదారి మార్గాలపై ట్రాఫిక్ రద్దీ నియంత్రించే క్రమంలో పోలీస్ శాఖ పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయడంతో పాటు క్యూ లైన్ ఉండేలా చూడాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆర్టీసీ సర్వీసులు గుడి ప్రాంగణం వరకు వచ్చేలా సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.. చెత్త చెదారం తొలగించే క్రమంలో వివిధ గ్రామ పంచాయతీలకు సంబంధించి పంచాయతీ డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యుత్తు నిరంతరాయం సరఫరా జరిగేలా ఆయా శాఖ ఏఈ విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా జాతరకొచ్చే ప్రజలకు ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తి ఆలయ పరిసరాల్లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర వైద్య సదుపాయాలు ఉండేలా చూడాలని మండల వైద్యశాఖ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పర్సా ఫౌండ్రీ డ్రెస్ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు ఈవో వేణుగోపాలచార్యులు సిబ్బంది పగడాల మోహనకృష్ణ పర్సా లలిత సాయి ఎమ్మార్వో ఏ రమేష్ ఎంపీడీవో శ్రీనివాసరావు ఎం పి ఓ రవీంద్ర ప్రసాద్ ఏ పి ఎం పి వెంకటేశ్వర్లు మండల వైద్యాధికారి సురేష్ ఆర్ ఐ శుభ కామేశ్వరి దేవి హౌసింగ్ ఏఈ నాగేంద్ర బాబు విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్ రెడ్డి ఎక్సైజ్ ఎస్సై వసంత పి ఆర్ డి ఈ కారేపల్లి సిఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ లు గుగులోతు హీరాలాల్ అడ్డగోడు ఐలయ్య మాజీ ఎంపీపీ భానోత్ దేవుల నాయక్ బానోతు రామ్మూర్తి నాయక్ ధారావత్ వినోద్ నాయక్ గుర్రం కిట్టు బోడ రవి ఎస్ వీరభద్రం మేదరి వీర ప్రతాప్ టోనీ హేమలత బాలాజీ నాయక్ బోడ రవి మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు బోడ సెట్ రామ్ పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్ ఆంగోత్ మాత్రు నాయక్ సంతోష్ ధారావత్ భీముడు ఈశ్వరి నందరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ...



*కారేపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త.*

వివిధ ప్రాంతాలకు చెందిన 35 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ్మ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణ లక్ష్మి ్మ పథకం ఎంతో వరమని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు కోట మైసమ్మ ఆలయంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త డాక్టర్ పర్సా పట్టాభిరామారావు, ఆలయ ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాష్ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాల్లో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, సీఐ తిరుపతి రెడ్డి, ఎస్సై గోపి, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఆర్ ఐ శుభకామేశ్వరి దేవి, హౌసింగ్ ఏఈ నాగేంద్రబాబు, నరేందర్, ఎక్సేంజ్ ఎస్సై వసంత, దేవాదాయ శాఖ ఈవోవేణుగోపాలచార్యులు, పగడాల మోహన్ కృష్ణ, సాయి, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, బానోతు రామ్మూర్తి, బానోతు దేవుల నాయక్, అడ్డగోడ ఐలయ్య, ధారావత్ వినోద్,మేదరి టోనీ, భీముడు, హీరాలాల్, బద్రు, సంతోష్, మత్రు నాయక్, బోడ రవి, వీరభద్రం, గుర్రం కిట్టు, మేదరి రాజా, భూక్య శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడిపూడి

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :*



పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షు లుగా కామేపల్లి మండలం నెమలిపురి తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా పిఆర్టియు కార్యాలయం లో జరిగిన కార్యవర్గ సమావేశంలో పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడిపూడి శ్రీనివాసరావును ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా కామేపల్లి మండల ఉపా ధ్యక్షుడిగా జి.సత్యనారాయణను,మండ ల కార్యదర్శిగా మద్దులపల్లి పాఠశాల చెందిన ఉపాధ్యా యుడు ఎస్.సుధాకర్ రెడ్డిని ఎన్నుకోవటం జరిగిందని మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు పి.రాములు,టి.వెం కన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మండల పి ఆర్ టి యు అధ్యక్షునిగా పనిచేసి మండలంలో పి ఆర్ టి యు సంఘాన్ని బలోపేతం చేయటంలో ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. జిల్లా ఉపాధ్యక్షునిగా గుడిపూడి శ్రీనివాసరావును ఎంపిక చేయటం పట్ల మండల అధ్యక్ష కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీ సెంటర్ లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఏర్పాట్లు

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

మండల కేంద్రమైన కామేపల్లి లోని ఎంపీ సెంటర్ లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈనెల 22 నుంచి అక్టోబర్ 3 వరకు ఉత్సవాలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఉత్సవాలను సాంప్రదా య బద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఘ నంగా నిర్వహించడం జరుగుతుందన్నా రు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని వారు కోరారు. వర్షా కాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసిన ట్లు వెల్లడించారు.

## బతుకమ్మ పాటలకు ఉత్సాహంగా నృత్యాలు

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల వ్యాప్తంగా పూల పండుగ బతుకమ్మ సంబురాలు ఆదివా రం ప్రారంభమయ్యాయి. గౌరమ్మ కు మహి ళలు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సంబురాలను ప్రా రంభించారు. తొమ్మిది రోజులు పాటు గ్రామ గ్రామాన వాడవాడల్లో కోలాహలంగా పండుగ వాతావరణం లో సంబరాలు మహిళలు నిర్వహించనున్నారు. మండల పరిధిలోని కామేపల్లి, తాళ్లగూడెం, ఊట్కూరు తదితర గ్రామాల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ చుట్టూ పాటలు పాడుతూ చప్పట్లు కొడుతూ సాంప్రదాయ నృత్యా లు చేశారు. మన సాంస్కృతి సాంప్రదా యాలను చాటి చెబుతూ బతుకమ్మ సంబరాలను తొలి రోజు నిర్వహించడం జరిగింది. దీంతో గ్రామాల్లో దసరాకు ముందే పండుగ వాతావరణం తో పాటు ఆధ్యాత్మిక వాతావరణం, కోలాహలం నెలకొంది. మహిళల్లో ఉత్సాహాన్ని నింపింది.

## దుర్గామాత విగ్రహ మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి

*!వైరా రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాతవా*



వైరా మండల పరిధిలో దుర్గామాత నవరాత్రి ఉత్సవ మండపాల ఏర్పాటు [illegible] ఆన్లైన్ లింక్ ద్వారా వివరాలు నమోదు చేసి పోలీసుల అనుమతి తీసుకోవాలని అని వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు అన్నారు. ఉత్సవాలు ప్రశాంత వాతణంలో సంతోషకరంగా జరుపుకో వాలిఅనితెలిపారు. పోలీసుపటిష్టరక్షణ కల్పిస్తాను. అన్ని గ్రామాలలో, వీధులలో మహిళలు అప్రమత్తమై ఉండాలని విలువైన అభరణాలు ధరించి జాగ్రత్తగా ఉండాలి. ఎవరైనా అనుమా నాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకి సమాచారం ఇవ్వాలి. పండుగలు సెలవుల సందర్భంగా ఇండ్లకు తాళం పెట్టీ ఎక్కువరోజులు సొంత గ్రామా లకు, దూరప్రాంతాలకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి విలువైన వస్తువు లు, అభరణాలు ఇంట్లో ఉంచకుండా లాకర్ లో పెట్టుకోవాలి. ప్రమాదాలకు దూ రంగా ఉండాలి. విద్యార్థులు,పిల్లలు అటల సమయంలో తల్లిదండ్రులు వా రిపై కొంత నిఘా ఉంచాలి. పిల్లలు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదు అన్నారు

## ప్రమాదకరంగా కనిపిస్తున్న రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలి

*వైరా రూరల్ సెప్టెంబర్ 21 ప్రభాత వార్త*

మండలంలో పలు ప్రాంత ప్రజల రవాణా సౌకర్యం రోడ్లపై ఏర్పడ్డ గుంటలను పూడ్చేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు దృష్టి సాధించాలని మండల సిపిఐ కార్యదర్శి యామాల గోపాలరావు అన్నారు. వైరా రింగ్ రోడ్డు వద్ద రోడ్డు పరిస్థితిని ఒక్కసారి గమనించాలని నిత్యం వందలాది వాహనాలు ఈ రింగ్ రోడ్డు నుంచి వెళ్తున్నాయని రోడ్లపై ఏర్పాట గుంతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు, మండలంలోని వైరా నుండి బోనకల్ వరకు ఉన్న రోడ్డు గుంటలమయంగా మారిందని ఈ గుంటలతో నిత్యం ఏదో ఒకచోట వాహనదారులు ప్రమాదాన్ని గురవుతు న్నారని అధికారులు చొరవ చూపించకపోతే పెను ప్రమాదాలు జరుగుతా యని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం వైరా మున్సిపాలిటీ పరిధిలోని సైదులు స్వామి దర్గా సమీపంలో ఏర్పడ గుంటలకు వైరం మండలం జింకలగుండం గ్రామానికి చెందిన వ్యక్తి హాస్పిటల్ కి వెళ్తూ కింద పడటంతో తీవ్ర గాయాలయాన్ని , తాటిపూడి వద్ద గొల్లపూడి వద్ద ఏర్పడ్డ గుంటలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు ప్రమాదాలు గురైన అన్నారు. ఆర్ అండ్ బి అధికారుల వైరాలో ఉన్నారా లేరా అనేది కూడా అర్థం కాని పరిస్థితి అని ఏరోజు రోడ్లపై ఆర్ అండ్ బి అధికారులు కనిపించిన పరిస్థితి లేదన్నారు, ముఖ్యంగా వైరా రింగ్ రోడ్డు వద్ద వాహనాల రద్దీ విపరీతంగా పెరగడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,రింగురోడ్డు వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలనే అని కోరారు, ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే ఆ కుటుంబాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ఆయన ప్రశ్నించారు, ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని హస్తవ్యస్తంగా ఉన్న రోడ్లపై పనులు చేపట్టాలని అన్నారు

## ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయాలి

*కామేపల్లి, సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*

రేకుల కింద పరదాలు కట్టుకొని నివసి స్తున్న అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు తక్షణమే మంజూరు చేయాలని సీపీఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం కామేపల్లి



మండలం జాస్తిపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వ హించారు. పలువురి ఇండ్ల వద్దకు వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించారు .జాస్తి పల్లి గ్రామంలో బీసీ వడ్డెర కులానికి చెందిన దేవండ్ల అయోధ్య,రాయల మంగయ్య కుటుంబాలు పిల్లాపాపలతో పూర్తిగా ఇల్లు లేకుండా రేకుల కింద పట్టాలు కప్పుకొని జీవిస్తున్నారని అలాం టివారు వానొస్తే తీవ్ర అవస్థలు పడుతు న్నారని వారే కాకుండా ఇంక చాలామంది అలాంటివారు గ్రామంలో ఉన్నారని తెలి పారు. అలాంటి వారికి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెండో విడత, మూడో విడతలలో ఇల్లు ఇస్తామని చెప్పారని కానీ అర్హులైన తమకు ఇల్లు ఇవ్వటం లేదని బాధితులు తమ దృష్టికి తీసుకు వచ్చారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లు ఉన్న ఆ పార్టీకి చెందిన వారికే ఇల్లు ఇస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా గ్రామాల్లో వాస్తవాలు పరిశీలిం చి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇల్లు ఇవ్వాలని సూచించారు. ఈ సర్వే కార్యక్ర మంలో సిపిఎం పార్టీ నాయకులు రాయ ల సత్యనారాయణ,ఆమంచి అంజయ్య, ఉప్పతల వెంకన్న,అజయ్ బాబు తదిత రులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## జి.ఎం ఆఫీస్,సింగరేణి క్వార్టర్స్‌ను పరిశీలించిన డాక్టర్ మట్ట..

### - జిఎం నియామకం చేపట్టి ఆఫీస్ ప్రారంభించండి

*సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:*



సత్తుపల్లి జేవిఆర్ఓసి సమీపంలోనూతనంగానిర్మించినసింగరేణి జి.ఎంకార్యాలయం భవనాన్ని , కిష్టారం గ్రామ సమీపంలో సింగరేణి అధికారులకు నిర్మిస్తున్న క్వార్టర్స్ భవనాలను, సింగరేణి కమ్యూనిటీ హాలు, కిష్టారం బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే సింగరేణి అధికారులు జి.ఎం నియామకం చేపట్టి



ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జియం కార్యాలయాన్ని ప్రారంభించాలని ఆయన కోరారు. సింగరేణిలోనే సత్తుపల్లి నుండి అత్యధికంగా సుమారు 16 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరుగుతున్నందున వెంటనే జి.ఎం ఆఫీస్ ప్రారంభించి సత్తుపల్లి లో సింగరేణి ప్రభావిత ప్రాంత నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జే.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్విఆర్ ప్రహ్లాద్ , కిష్టారం ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావు , సంక్షేమ అధికారి దేవదాస్ , సివిల్ ఎస్సీ రవికుమార్, సూపర్వైజర్ నవీన్ , సత్తుపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహరావు , నరుకుల్ల అప్పారావు , ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఫిట్ సెక్రటరీలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ కోటి , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్ , పొట్టి కిరణ్ , రఫీ , రషీద్ , నరేందర్ , మురళి , రామచందర్ , రాజేందర్ , రాంబాబు , శ్రీకాంత్ , పట్టణ కాంగ్రెస్ , ఐఎన్టీయూసీ నాయకులు , పాల్గొన్నారు.

## కరెంటు షాక్ గురైన కార్తీక్‌కు ఆర్యవైశ్య సంఘం చేయూత...

*సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలం పాకలగూడెం గ్రామానికి చెందిన బచ్చా కార్తీక్ కరెంట్ షాక్ గురై తీవ్ర గాయాలయి హైదరాబాదులోని గచ్చిబౌలి ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్తీక్ ఆర్యవైశ్య సంఘం ముందుకు వచ్చి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించింది. మానవతా దృక్పథంతో గంగారం ఆర్యవైశ్య సంఘం తరఫున గ్రామ ఆర్యవైశ్య సంఘం దాదాపు25 వేల రూపాయలు ఆదివారం అందజేసినట్లు సంఘం ప్రతినిధులు వంకదారు వాసు, వందన పు వెంకటేశ్వరరావు, వంకాయల వరప్రసాద్, రాచమల్ల రాము, రాచమల్ల నాగేంద్రరావు, రాచమల్ల రవికుమార్, రాచమల్ల నారాయణరావు, సమమంతుల పెద్ద బసవరావు, సమయంతుల సత్యనారాయణ, సమయం తల శ్రీనివాసరావు, సుగ్గల బాబు,ముత్త సురేష్, ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. వీరితోపాటు వాసవి క్లబ్ బుగ్గపాడు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం తరఫున కూడాసహాయంఅందిస్తున్నట్లు వారు తెలిపారు.

## లంకపల్లి రజక వృత్తి దారుల గ్రామ కమిటీ ఎన్నిక

*పెనుబల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

లంకపల్లి రజక వృత్తిదారుల సమావేశం ఆదివారం లంకపల్లి లో జరిగింది. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా సురటి కృష్ణ, ఉపాధ్యక్షులుగా గోనెల రామారావు, కోశాధికారిగా గోనెల వేణు, సెక్రటరీగా మంచినీల వెంకటేశ్వరావులను కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వర రావు,



మండల నాయకులు భోగి మోహన్, భోగి మోహన్ రావు, లంకపల్లి రజక వృత్తిదారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం...

### - ద్వారకాపురి కాలనీ సమస్యలు పరిష్కరించండి: సిపిఐ

*సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పేదలు తమ సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. సిపిఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి కాలనీలో దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ద్వారకాపురి కాలనీలో అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని సింగరేణి బ్లాస్టింగ్ వల్ల ఇల్లు పగిలిపోయి ఇబ్బంది పడుతున్నారని వారికి నష్టపరిహారం ఇచ్చి మరమ్మత్తులు చేపట్టాలని, మంచినీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని ఉంటున్న వారికి




పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 33/11కేవీ లైన్ తీసివేయాలని ఇంకా అంతర్గత రోడ్లు నిర్మాణం చేపట్టాలని పోరాడుతున్న సిపిఐ కు ప్రజలు అండగా ఉండాలని దండు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మహిళా సమైక్య సత్తుపల్లి డివిజన్ కన్వీనర్ ఎస్ కే రంజాన్ బి పాలకుర్తి వీరయ్య టౌన్ కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శి గిరిజన రాజశేఖర్, వైయస్ యూత్ నాయకులు ద్వారకాపురి కమిటీ అధ్యక్షుడు సీమోను, కార్యదర్శి వెంకట మాణిక్యం తులసి మాలతి, దోజర్,నాగరాజు, మహేష్,మంద నాగరాజ్, సత్తెనపల్లి లక్ష్మి, శ్రీదేవి,ప్రసాదు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళకు రెండు కొత్త పథకాలు

### - దరఖాస్తులకు ఆఖరు తేదీ వచ్చే నెల ఆరు...

### - మైనార్టీ జిల్లా అధికారి ముజాహిద్..

*సత్తుపల్లి సెప్టెంబర్ 21 ప్రభాతవార్త :*



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన మహిళకు ఆర్థికంగా చేయూత అందించేందుకు రెండు కొత్త పథకాలు ప్రభుత్వం ప్రవేశ పెట్టిందనిజిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మద్ ముజాహిద్ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. ప్రభుత్వం మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పథకం, రేవంతన్న కా సహారా పథకాలను కొత్తగా ఏర్పాటు చేసిందని ఈ పథకాల కోసం మైనార్టీ మహిళలు వచ్చే నెల ఆరవ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ముజాహిద్ కోరుతున్నారు. ఇందిరమ్మ మహిళా యోజన పథకం కింద, లబ్ధి పొందే వారికి ఒక్కొక్కరికిప్రభుత్వం 50వేల రూపాయలు చిన్న వ్యాపారాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుందని, ఈ పథకానికి వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాథలు, అవివాహితులు, అర్హులన్నారు. మరో రెండో పథకం రేవంతన్న కా సహారా ఈ పథకం కింద మీ స్కిన్ ల కోసం, ఫకీర్, దూదేకుల, వర్గాలకు మోపెడు వాహనాల కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయలు గ్రాంట్ ను మంజూరు చేయనున్నట్లు ముజాహిద్ తెలిపారు.కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు, ఫఖీర్, దుదేకుల వారు తమ ఆన్ లైన్ దరఖాస్తులను వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. ఆన్ లైన్ దరఖాస్తులు సమర్పించడానికి వచ్చేనెల 6 న చివరి తేదీ అని ముజాహిద్ తెలిపారు. ఈ పథకాలు పొందటానికి దరఖాస్తుదారులు రేషన్ కార్డులు కలిగి, ఐదవ తరగతి చదివి, 2155, సంవత్సరాల మధ్య కలిగి, గత ఐదేళ్లలో పీజీ ఎం ఎఫ్ సి నుంచి ఆర్థిక సహాయం పొందకుండా, గ్రామీణ ప్రాంతాల వారు వార్షిక ఆదాయం లక్ష50 వేలు, పట్టణ ప్రాంతాల వారు రెండు లక్షల ఆదాయంలోపు కలిగి ఉన్నవారు దీనికి అర్హులు. ఈసదవకాశాన్ని మైనారిటీ మహిళలు, ఫఖీర్, దుదేకుల వారు సద్వినియోగం చేసుకోవాలని,వివరాలకు మొబైల్నెంబరు9704003002 ను సంప్రదించాలన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలి

### - మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు

*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

స్వచ్ఛత హీసేవ కార్యక్రమాలలో భాగంగా ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపాలిటీ మేనేజర్ నాగేశ్వరరావు ప్రజలను కోరుతున్నారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జరిగే ప్రత్యేక పారిశుద్ధ కార్యక్రమాలు లో భాగంగా మున్సిపాలిటీ సిబ్బందికి సహకరిస్తూ వారితోపాటు భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నారు. రోజువారి కార్యక్రమాల్లో భాగంగా స్థానికంగా ఉన్న మున్సిపాలిటీ వార్డుల్లో ప్రజలు సహకరిస్తే త్వరితగతన



స్వచ్ఛత హిసేవా కార్యక్రమాలు పూర్తయి దోమలు ఈగలు దుర్వాసన నివారణకు అవకాశం ఉందని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని నిధులు కొరతతో నిరసించి పారిశుద్ధ కార్యక్రమాల పట్ల ఆలస్యం జరుగుతుందని తెలిపారు. అయినా కూడా స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది కొరత ఉన్న కూడా పనులు చేపిస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ రెండో తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమాలలో రోజువారి ప్రత్యేక కార్యక్రమాలు కు ప్రజలు సహకరించాలని మేనేజర్ నాగేశ్వరరావు కోరారు.

## డంపింగ్ యార్డ్‌గా మారిన పంచాయతీ ట్రాక్టర్

*కల్లూరు, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:*

కల్లూరు మండలం పోచవరం గ్రామంలో ఉన్న పంచాయతీ ట్రాక్టర్ డంపింగ్ యార్డ్ గా మారింది. గ్రామంలో విందులు, వినోదాలకు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు వ్యర్థాలను దగ్గరలో ఉన్న పంచాయతీ ట్రాక్టర్ లో వేసి అలానే నెలరోజు పాటు ఉంచటంతో దానిలో కోతులు, కుక్కలకు ఆవాసంగా ఏర్పాటు చేసుకొని, దుర్వాసనగా మార్చుతున్నారు. సమీపంలో డబల్ బెడ్ రూమ్ వాసులు కనీసం రెండు రోజులకు ఒకసారైనా తీసివేయాలని పంచాయతీ అధికారులను కోరుతున్నారు. కదలని ట్రాక్టరు మురుగు తున్న చెత్త తో, దోమలు, ఈగలు పెరుగుదల దుర్వాసనతో



ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా తీపిస్తామని వివరణ ఇచ్చారు.

## ప్రభుత్వ బాలికల కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్21, (ప్రభాతవార్త):**
మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి గ్రామంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ శిబిరం రెండవ రోజుకు చేరుకుంది. బతుకమ్మ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో బతుకమ్మ



వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ పొక్కుల సదానందం హాజరై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగంగా అతిపెద్ద పండుగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో తమ సంతోషాన్ని తెలియజేస్తారన్నారు. ఎన్ఎస్ఎస్ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లాలని రపతి ఒక్క విద్యార్థి సేవాభావంతో సమాజానికి అంకితంకావాలని విద్యార్థులకు హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జక్కుల స్వాతి, శ్రీకళ, పద్మ, విజయ్, అధ్యాపకులు స్వరూప, సృజన, శ్రావణ్‌కుమార్‌తో పాటుగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామస్థులు పాల్గొన్నారు.

## లంబాడిల ఐక్యత కోసం తండాలబాట పట్టిన పెద్దలు

**చిన్నగూడూరు, సెప్టెంబర్21, (ప్రభాతవార్త):**
మహబూబాబాద్ పార్లమెంట్ కేంద్రంలో ఈనెల 28న జరిగే లంబాడీల



ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని మండల సేవాలాల్ సేన అధ్యక్షులు బాదావత్ సురేష్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం సంబంధిత కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతి ఐక్యతను చాటి మానుకోట పార్లమెంట్‌లో నగారా మోగిద్దామంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధారాసింగ్, సర్యా, యాకీ, హుస్సేన్, చిరంజీవి, నాగార్జున, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రతుకునిచ్చే అమ్మ బతుకమ్మ

### -చిన్నగూడూరులో బతుకమ్మ సంబరాలు ప్రారంభం

**చిన్నగూడూరు, సెప్టెంబర్21, (ప్రభాతవార్త):**
తెలంగాణ సాంస్కృతికి ప్రతిబింబం బతుకమ్మపండుగ. బ్రతుకునిచ్చిన అమ్మ బతుకమ్మ ఈ నేల మీద చెట్టుకు పూసే పువ్వును కొలిచే పండుగ బతుకమ్మ పండుగ. తెలంగాణలోని ప్రతి పల్లె బతుకమ్మ పండుగకు ముస్తాబైంది. తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ పండుగ ఒక్కో రోజు ఒక్కొక్క ప్రత్యేకం. చిన్నగూడూరు మండలకేంద్రంలో మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను డప్పుచప్పుళ్ల మధ్య స్థానిక ముత్యాలమ్మ చెరువు వద్దకు తీసుకెళ్లి బతుకమ్మ పాటలతో అలరించారు. అనంతరం చెరువులో వదిలేసి తమ వెంట తెచ్చిన ప్రసాదాలను పంచుకున్నారు. మెట్టినింటి నుండి పుట్టింటికి చేరిన ఆడపడుచులతో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి.



## పాస్టర్ ఏసుబాబుకు ఘన సన్మానం

**కూసుమంచి, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండల కేంద్రంలోని సీఎస్ఐ ఇమ్మానియేలు చర్చి పాస్టర్ రెవరెండ్, నక్క ఏసుబాబుకు ఆదివారం సంఘస్తులు ఘన సన్మానం



చేశారు. ఈ చర్చిలో గత 16 నెలల పాటు సేవలందించి వైరా మండలం గోవిందపురం చర్చికి బదిలీ కావడంతో ఏసుబాబు, కరుణకమలాకర్ దంపతులకు సన్మానం చేశారు. వారికి శాలువాలు కప్పి, నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ ఏసుబాబు కూసుమంచి పాస్ట్రేట్ కు చేసిన సువార్త పరిచర్య గురించి, చర్చి అభివృద్ధికి, చేసిన సేవలు, చర్చి నిర్మాణానికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, పాస్ట్రేట్ కోశాధికారి సరిత, సంఘస్తులు, అరుణ, కృపా, గోపాల్, మార్టిన్, కళ్యాణి, అబ్రహం, జాన్ కుమారి, ఉషా, భాను, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి, వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం

**బచ్చన్నపేట, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త) :**
తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధర్పల్లి చంద్రం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు ఆధ్వర్యంలో ఆదివారంముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , కార్మికశాఖ మంత్రి వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలిచి లేబర్‌కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో ఆరులక్షల ఉండగా ఇప్పుడు 10లక్షల రూపాయలు ఇన్సూరెన్స్, అలాగే లక్ష 30వేల రూపాయలను రెండులక్షల రూపాయలుగా మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారి ప్రభుత్వానికి బచ్చన్నపేట మండలం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి వెంటే భవన నిర్మాణ కార్మికులను ఉంటామని ఈ నిర్ణయంతో ఎన్నో కుటుంబాల జీవితాల్లో మరింత వెలుగు నిండుతుందని హర్షం వ్యక్తంచేశారు. అంతేకాకుండా 60సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు లేబర్‌కార్డును కొనసాగించాలి అని 60సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దామర బాల నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి తుడుం రాజ్ కుమార్, టైల్స్ మండల అధ్యక్షుడు గంధమల్ల కృష్ణయ్య, పెయింటర్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల మల్లేశం ,మండల నాయకులు కర్రె పర్వతాలు, మేకల ఆంజనేయులు, మేకల మల్లేష్ ,స్థానిక భాస్కర్, దేవరకొండ మల్లేశం, మెంబర్లు కొలుకూరి వెంకటయ్య, గొడుగు మల్లేశం, జెర్రిపోతుల భాస్కర్, వజ్రోజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రేపటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### - ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్

**జనగామ టౌన్, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త) :**
ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమ నేపథ్యంలో నేటి (సోమవారం) జరిగే ప్రజావాణిని రద్దు చేసినట్లు ఇన్‌చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. పరిపాలన కారణాలవల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని మాత్రమే రద్దు చేసినందున ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ఇంచార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ కోరారు.

## మాజీ కారోబార్ మృతిపట్ల సంతాపం

**బచ్చన్నపేట, సెప్టెంబరు 21 (ప్రభాతవార్త) :**
బచ్చన్నపేట మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మాజీ కారోబార్ గజ్జెల బాల్‌నారాయణ మృతిపట్ల తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం ఆదివారం ప్రగాఢ సంతాపం ప్రకటించింది. ఆయన మృతి కుటుంబానికి తీరని లోటు అని సంఘం కొనియాడింది. కారోబార్‌గా నిత్యం ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, ఆయన ఇటీవల అనారోగ్యంకు గురై మృతి చెందడం కుటుంబానికి తీరని లోటని, తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జేఏసీ మీడియా ఇంచార్జ్ తెలుకంటి మురళి అన్నారు.




## మండ్రాజుపల్లిలో పలువురు బిజేపిలో చేరిక

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త):**
మండ్రాజుపల్లి గ్రామంకు చెందిన గడ్డం వెంకటేశ్వర్లు తో పాటు మరికొందరు ఆదివారం నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు



పాగర్తి సుధాకర్ సమక్షంలో బిజేపి పార్టీలో చేరారు. బిజేపి పార్టీ లో చేరిన వారికి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పార్టీ కండువాలను కప్పి బిజేపి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై పలువురు బిజేపి పార్టీలో చేరుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, భవనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కొండా హర్ష, భూలక్ష్మి ృ, కాశయ్య, వేణుబాబు, మూడు రమేష్, క్రాంతి, కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.

## జీళ్లచెరువులో బతుకమ్మ వేడుకలకు ముమ్మరంగా ఏర్పాట్లు

### దోజర్ సహాయంతో పారిశుధ్య పనులు

**కూసుమంచి, సెప్టెంబర్ 21 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో ఆదివారం పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో ప్రతి ఏడాది బతుకమ్మ, దేవి నవరాత్రుల సంబురాలను ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు, యువత బతుకమ్మ ఉత్సవాలను, భక్తులు నవ రాత్రులు పాటు కనకదుర్గమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటారు. అందులో భాగంగానే గ్రామంలోని చెరువు వద్ద బతుకమ్మలను, దుర్గమ్మ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రాంతాలను దోజర్ల సహాయంతో శుభ్రం చేశారు. భక్తులు, మహిళలు చెరువులోకి దిగేందుకు గాను ప్రత్యేకంగా ర్యాంప్ ఏర్పాటు చేశారు. అలాగే చెరువుకట్టకు ఇరువైపుల శుభ్రం చేయించారు. చెరువు కట్టకు వీధి లైట్లు వేశారు. శ్మశాన వాటిక వద్ద జేసీబీతో చెత్తను, పిచ్చి మొక్కలను, కంప చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, మొక్క ఉపేందర్, ఐతగాని నాగేశ్వరరావు, బెజవాడ శ్రీకాంత్, గుండమాల పుల్లయ్య, పంచాయతీ సిబ్బంది బాలబోయిన గోపి, వెంకన్న, రమేష్ హాజరైయ్యారు.



# సమర్ధవంతంగా స్యాండ్ బజార్ల సహకారంతో ఇసుక సరఫరా

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**


**పారదర్శకంగా ఇసుక సరఫరా**

**పుష్కలంగా ఇసుక ఇందిరమ్మ ఇళ్లకు 1,100క్రే మెట్రిక్ టన్ను**

**మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇసుక రీచ్ ల నిర్వహ జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్ 21, ప్రభాత వార్త :** జిల్లాలో గృహ నిర్మాణ పనులకు, ముఖ్యంగా ప్రభుత్వ పథకాలలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ళు సహా అన్ని నిర్మాణాల అవసరాలకు తగినంత ఇసుక అందుబాటులో ఉన్నదని, పారదర్శకంగా, సమర్థవంతంగా ఇసుక సరఫరాకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో కూసుమంచి, మధిర, కామేపల్లి, సత్తుపల్లి, ఖమ్మంలలో స్యాండ్ బజార్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇట్టి స్యాండ్ బజార్ లలో ఇప్పటి వరకు మొత్తం 5194 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో 634 మెట్రిక్ టన్నులు వివిధ అవసరాలకు సరఫరా చేసినట్లు, ఇంకను 4560 మెట్రిక్ టన్నుల ఇసుక స్యాండ్ బజార్‌లలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి 1,100/ లకే మెట్రిక్ టన్ను ఇసుక అందిస్తున్నట్లు తెలిపారు. కూసుమంచి స్యాండ్ బజార్ లో 1058 మెట్రిక్ టన్నుల ఇసుక ఉండగా, అందులో ఇప్పటి వరకు 634 మెట్రిక్ టన్నులు పంపిణీ చేయడం జరిగిందని, 424 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నదని, అలాగే మధిర లో 1164 మెట్రిక్ టన్నులు, కామేపల్లిలో 832 మెట్రిక్ టన్నులు, ఖమ్మం లో 1500 మెట్రిక్ టన్నులు, సత్తుపల్లి స్యాండ్ బజార్‌లో 640 టన్నుల ఇసుక నిల్వ ఉందని కలెక్టర్ తెలిపారు. ఇసుక రీచ్ లను మహిళా సంఘాలకు కేటాయించి కూపన్ ల ద్వారా ఇందిరమ్మ ఇళ్లకు సరఫరా చేస్తున్నామని, ఇసుక సరఫరా పారదర్శకతతో, సమయానికి సరఫరా చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు ఇసుక కొరత రాకుండా జిల్లాలో సమన్వయంతో పంపిణీ జరుగుతుందని, ఎటువంటి సమస్యలైనా ఎదురైతే వెంటనే జిల్లా స్యాండ్ కమిటీకి సమాచారం అందజేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.




## ఖమ్మంలో దారుణం

**అమ్మకానికి పసికందు**

**ఖమ్మం సెప్టెంబర్ 21 ప్రభాతవార్త:** ఖమ్మంలోదారుణమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆస్పత్రిలో జన్మించిన ఆడ శిశువును అమ్మకానికి పెట్టారు . మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలంలోని కూన్యా తండా ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలిక గత రెండు రోజుల క్రితం ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో డెలివరీ అయింది. అయితే కాన్పులో మైనర్ బాలిక అమ్మాయికి జన్మనిచ్చింది.మైనర్ బాలికకు పెళ్లి కాలేద అని తెలుస్తుంది.అపుడే పుట్టిన పసికందును అమ్మకానికి పెట్టడంతో అదే ఆసుపత్రిలో నర్స్ ద్వారా పిల్లలు లేని దంపతులకు ఫోన్ చేసి రూ. 2 లక్షలు పసికందు ఉందని చెప్పడంతో వారు అమ్మాయి కాబట్టి రూ. 1.50 లక్షలకు బేరం కుదిరినట్లు తెలుస్తుంది.. నర్స మాట్లాడిన కాల్ రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ విషయం పై జిల్లా అధికారులు ఇప్పటివరకు ఎలాంటి దర్యాప్తు చేపట్టలేదని తెలిసింది. చైల్డ్ వెల్ఫేర్ అధికారులు సంబంధిత ఆస్పత్రికి వచ్చి విచారణ చేపట్టారు.

# ఏ పార్టీయే తెలియని సుంకవల్లికి "ఆత్మ" అవసరమా

**పాత కాంగ్రెస్ వారికి విలువ ఇవ్వరా**

**రాష్ట్ర ఇంచార్జికి బత్తిన ఫిర్యాదు**

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త**

పదిపార్టీలు మారి వచ్చిన సుంకవల్లి వీరభద్రరావుకు "ఆత్మ" కమిటీ ఛైర్మెన్ పదవి ఇవ్వడం ఘోరతప్పిదమని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిన పార్థసారథి ధ్వజమెత్తారు. ఈమేరకు ఆయన రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జి కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. 2017 తర్వాత పార్టీలోకి వచ్చిన వారికి నామినేటెడ్ పదవులు ఇవ్వరాదని ఓ నియమాన్ని పెట్టుకున్నాక కూడా ఇలా మాటతప్పి ప్రవర్తిస్తే నాయకత్వం పట్ల నిబద్ధతగల కార్యకర్తల్లో ఆత్మస్థయిర్యం సన్నగిల్లిపోతుందని సారధి ఆందోళన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా కాంగ్రెస్‌ని అంటిపెట్టుకుని వేళ్ళాడుతున్న నిజాయితీకి విలువెక్కడ ఉన్నదని నిలదీశారు. సుంకవల్లి వీరభద్రరావు ఇప్పటికి ఎన్నిపార్టీలు మారారో ఆయనకే తెలియదని, అలాంటివారిని తెచ్చి ఇలా నెత్తనెక్కిస్తే క్యాడర్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆయన వల్ల పార్టీకి కించిత్ ప్రయోజనం లేకపోగా పైగా నష్టాన్ని మూటగట్టుకోక తప్పదన్నారు. క్రమశిక్షణగల కార్యకర్తలుగా ఇన్నాళ్లూ ఓపిక పట్టామని, కానీ ఇకపై సమరమేనన్నారు. మొదటినుంచీ మూడురంగుల జెండాను నమ్ముకుని పనిచేస్తున్న వారెందరో సమర్థులుండగా, జంప్‌జిలానీకి పదవి కట్టబెడితే భవిష్యత్తుల్లో దీని దుష్ప్రభావం చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

# భద్రాద్రి దేవస్థానంలో విడ్డూరం

**మూత్రశాలల వద్ద డబ్బులు వసూలు చేస్తున్న వైనం**

**నేటికీ అందుబాటులోకి లేని ఫస్ట్ ఎయిడ్ సెంటర్**

**మూత్రశాల సిబ్బందిపై ఈవో ఆగ్రహం**

**పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కొరకు వైద్యశాఖ అధికారులను సంప్రదిస్తా : ప్రభాతవార్తకు ఈవో వివరణ**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** దక్షి ణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో విడ్డూర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. అనేకమంది భక్తులు వస్తున్న తరుణంలో దేవస్థానం ఆవరణంలోని ఆంజనేయస్వామి గుడి వెనకాల గల మూత్రశాలల వద్ద మూత్రశాల నిర్వాహకులు డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలైతే మలవిసర్జనకే డబ్బులు తీసుకోవాల్సి ఉండగా... ఆ డబ్బులు ఎటూ సరిపోవడం లేదని భావిస్తున్నారో ఏమో మూత్ర శాలల వద్ద కూడా భక్తుల ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారు. మరింత విడ్డూరం ఏమిటంటే వివిధ ప్రాంతాల నుంచి రామయ్య సేవకు వచ్చే మహిళా బృందాల వద్ద నుంచి సైతం డబ్బులు వసూలు చేస్తున్నారు. అసలైతే రామయ్య సేవకు వచ్చే మహిళా భక్త బృందాలు దేవస్థానం కు తమ వెంట ఎటువంటి బ్యాగులు గాని, ఫోనులు కానీ తీసుకుని రావద్దు అని నిబంధనలు ఉన్నాయి. ఇటువంటి క్రమంలో రామయ్య సేవ చేసుకునే మహిళా భక్త బృందాలే మూత్రశాల వద్దకు వెళ్లి అవమానానికి గురవుతున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. కాగా పలువురు ఈ విషయాన్ని కార్యనిర్వాహణాధికారి కే.దామోదర్ రావు దృష్టికి తీసుకుని వెళ్ళగా మూత్రశాల నిర్వాహకులను పిలిపించి చివాట్లు పెట్టారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని.... మరలా పునరావృతమైతే ఉపేక్షి ంచేది లేదని ఆదివారం హెచ్చరించారు. నేటికీ అందుబాటులో లేని ఫస్ట్ ఎయిడ్ సెంటర్భద్రాచలం దేవస్థానంలో ప్రత్యేకంగా ఒక గదిని ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కేటాయించి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే వయస్సు పైబడిన వారు ఉదయాన్నే రామయ్య దర్శనం చేసుకోవాలనే ఆత్రుతతో ఉపవాస దీక్షలు పూనుకొని వచ్చి వేచి ఉంటారు. లేదా స్వామి వారి ఆర్జిత సేవలో పాల్గొనాలని ఉదయాన్నే వస్తుంటారు. అదేవిధంగా భక్తులు రద్దీగా ఉన్న సమయాల్లో సైతం క్యూలైన్ల వద్ద గాలి ఆడక ఉక్కపోతకులోనై స్పృహ తప్పే అవకాశాలు సైతం ఉన్నాయి. గతంలో సుమారు సంవత్సరం క్రితం భద్రాచలంలోని శాంతినగర్ కాలనీ చెందిన ఓ బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయ్ శ్రీ లక్ష్మీ త అనే వృద్ధురాలు ఉపవాసంతో ఉదయాన్నే స్వామివారి దర్శనార్థం రాగా ఆమె షుగర్ లెవెల్స్ పడిపోయి స్పృహ కోల్పోయింది. వెంటనే స్పందించిన ఎస్పీఎఫ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా అప్పటికే ఆమె మృతి చెందింది. ఇటువంటి దురదృష్టకరమైన ఘటనలు జరగకుండా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ను ఏర్పాటు చేసి ఒక వైద్యాధికారి, వైద్య సిబ్బంది, అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రామ భక్తులు కోరుతున్నారు. ఫస్ట్ ఎయిడ్ సెంటర్ కొరకు వైద్యశాఖ అధికారులను సంప్రదిస్తా దేవస్థాన ఈవో కే.దామోదర్ రావు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అంశంపై దేవస్థాన కార్యనిర్వాహణాధికారి దామోదర్ రావును ప్రభాతవార్త వివరణ కోరగా... దేవస్థానం ఆవరణలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ అవసరం ఉంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు, జిల్లా వైద్య శాఖ అధికారి ని సంప్రదించి త్వరిత గతిన దేవస్థానంలో ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు కొరకు కృషి చేస్తానని ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.

బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
ఇది మహిళలు జరుపుకునే పూల పండుగమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
గౌరీదేవి పూజ తొమ్మిది రోజులు జరిపే పండుగమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
రంగురంగు పూలతో బతుకమ్మా !
పాటలతో ,డ్యాన్సులతో అలరిస్తామమ్మ !!
ప్రకృతి ప్రసాదించిన బతుకమ్మా !
మా పంటలకు భరోసా ఇచ్చే బతుకమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
స్త్రీలు జరుపుకొనే పండగ బతుకమ్మా !
నువ్వు వెలుగులు నింపే బతుకమ్మా !!
తంగేడు ,బంతిల బతుకమ్మా !!
జీవితాలు రంగులమయం చేసే బతుకమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
ఎంగిలి పూల బతుకమ్మ ,తొలిరోజు పండుగ బతుకమ్మా !
అటుకుల బతుకమ్మా నీవమ్మా !
మా ఆశలు నెరవెర్చే బతుకమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
ముద్దపప్పు బతుకమ్మ నీవమ్మా !
మాకు మురిపాలు పంచే బతుకమ్మా !
నానే బియ్యం నీకు బతుకమ్మా !
మా పంటలకు అండ బతుకమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
అట్లబతుకమ్మ నీవమ్మా ..అట్లే నైవేద్యం బతుకమ్మా అలక బతుకమ్మా నీవమ్మా ..
నీ అలక తీరుస్తాం బతుకమ్మా !!
వేపకాయల తల్లి నీవు బతుకమ్మా !
మాకు కుటుంబ దేవత నీవమ్మా !!
వెన్న ముద్దల బతుకమ్మా ..మాకు వెన్నుదన్ను నీవే బతుకమ్మా !!
సద్దుల బతుకమ్మ నీవమ్మా .. నిన్ను ఘనంగా సాగనంపుతాం బతుకమ్మా !!
బతుకమ్మ ,బతుకమ్మ ,బతుకమ్మా !
మల్లి తిరిగి రావమ్మా బతుకమ్మా !!



రచన :సురేష్ బాబు ,తోటమల్ల
SA (PHY ),భద్రాచలం

# టీడబ్ల్యూజేఎఫ్‌పై కుట్రతో విచ్ఛిన్నం చేసే వ్యక్తులకు మద్దతు లేదు

## -టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) పై కుట్ర పన్ని విచ్చినం చేసేందుకు వరంగల్ జిల్లాలో కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల సంఘ సభ్యులు అప్రమత్తంగా ఉండాలనిటీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ అన్నారు. నర్సంపేటలోని ఎస్ ఆర్ ఒకేషనల్ కళాశాల అవరణలో సురేష్ అధ్యక్షతన అదివారం టీడబ్ల్యూజేఎఫ్ ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రెండు నెలల క్రితమే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ జరిగిందని, పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నికున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గతంలో యూనియన్ జిల్లా బాధ్యతలు గా ఉన్నవారు మూడేళ్లుగా జర్నలిస్టుల సమస్యలను, సంఘం అభివృద్దిని పట్టించుకోకుండా సంఘాన్ని బలహీన పర్చిన వ్యక్తులు మళ్ళీ తమకే నాయకత్వం కావాలంటూ కుట్రలు చేస్తున్నారన్నారు. ఒకే పత్రికకు చెందిన ఆ నలుగురైదుగు యూనియన్ ను శాసిస్తున్నారన్నారు. చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్దంగా యూనియన్ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రెండు నెలల క్రితం వరంగల్ జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ, కమిటీ ఎన్నిక జరిపించడం జరిగిందన్నారు. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణంలో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచనతో సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్దితో సంఘాన్ని చీల్చేందుకు ఈనెల 22 న మళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. విచ్చిన్నకర వ్యక్తుల చేస్తున్న చర్యలకు జిల్లాలోని జర్నలిస్టుల మద్దతు గానీ, ప్రజాప్రతినిధుల, అధికారుల మద్దతు గానీ లేదన్నారు. కేవలం రాష్ట్ర, జిల్లా సంఘంలోని ఒక పత్రికకు చెందిన కొద్ది మంది నాయకుల, జర్నలిస్టుల మద్దతుతో ఫెడరేషన్ విచ్చిన్నకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై దృష్టి పెట్టకుండా, ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయి. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ ను చీల్చే కుట్రలు జరుగుతున్నాయి. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో భయటపడుతుంది. ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ విచ్చిన్నం కానివ్వబోమన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులు ఐక్యతతో విచ్చిన్నకర వ్యక్తుల శక్తులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు టీ. స్వామినాథ్ ,జిల్లా కోశాధికారి భానోత్ సురేష్ , సహాయ కార్యదర్శి గాదం సురేష్ , కార్యవర్గ సభ్యులు కందలోజు శ్రీనివాస్ , శెట్టిపెల్లి విజెందర్ , తౌటు శ్రీకాంత్ , వల్లభనేని కిరణ్ , మామిండ్ల వీరారెడ్డి ,మాధరపు శ్రీనివాస్ ,వీరభద్రయ్య ,కె.భరత్ ,వెంకన్న ,నరేష్ ,వెంకన్న ,శ్యామ్ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గోన్నారు.

# సంబురంగా మొదలైన బతుకమ్మ వేడుకలు

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దంపట్టే పండుగల్లో అత్యంత ప్రధానమైన బతుకమ్మ సంబురాలు నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు కొనసాగనున్న ఈ బతుకమ్మ పండుగ వేడుకల్లో మొదటి రోజైన ఎంగిలిపూల బతుకమ్మను మహిళలు రంగు రంగుల పూలతో పేర్చి భక్తి శ్రద్దలతో గౌరిదేవికి పూజలు నిర్వహించిన అనంతరం పట్టణంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం, శివాంజనేయస్వామి దేవాలయం, శ్రీవాసవికన్యకాపరమేశ్వరి ఆలయం వాసవి కళ్యాణమండప ప్రాంగణాల్లో బతుకమ్మ





ఆటపాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మ డీజేపాటలతో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా మహిళలు చప్పట్లు కొడుతూ, చిందులు వేస్తూ బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం ఒకరికొకరు పసుపు, కుంకుమలతో వాయినాలు ఇచ్చుకుంటూ బతుకమ్మ దేవత అయిన ఆ శ్రీమహాలక్ష్మిదేవి యొక్క చల్లని చూపు తమ కుటుంబాలపై ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంతో పాటు పలు గ్రామ పంచాయతీలు లైటింగ్, సౌండ్ సెట్టింగ్‌తో పాటు పలు ఏర్పాట్లు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నర్సంపేట పట్టణంలోని బతుకమ్మ ఆట స్థలాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**నెక్కొండలో....**

నెక్కొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ సంబరాలను మహిళలు ఎంతో ఉత్సాహబరితంగా ఆదివారం నిర్వహించారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి పట్టణంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయంతో పాటు పలు ఆట మైదానాల వద్ద బతుకమ్మ ఆటలను ఆడారు. చిన్నా పెద్దా వయోబేదం లేకుండా మహిళలు కోలాటాలు, చప్పట్లు కొడుతూ బతుకమ్మ డీజే పాటలకు చిందులు వేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.





# గంజాయి సేవిస్తున్న ఐదుగురు అరెస్టు

## - గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తప్పవు

## - డీఎస్పీ అబ్దుల్ రెహమాన్

*కొత్తగూడెం క్రైమ్ ప్రభాతవార్త:*



శనివారం మేధీర బస్తీకి చెందిన అజ్మీరా లోకేష్, ప్రగతినగర్‌కి చెందిన సయ్యద్ ఖలీద్, శ్రీనగర్ కాలనీకి చెందిన కుక్కల భాస్కర్‌లు గంజాయి సేవిస్తుండుగా వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ముర్రేడు వాగు సమీపంలోని ఓల్డ్ డిపో ఏరియాకి చెందిన ఎండీ.షారుక్, రామవవరం నాగయ్య గడ్డకు చెందిన కందుల అనిల్‌కుమార్‌లు గంజాయి తాగుతూండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఆదివారం వారు ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసుల పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

***గంజాయి సేవిస్తే కఠిన చర్యలు తప్పవు: డీఎస్పీ***

గంజాయి తాగే వారిపై కఠినమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. యువత మత్తు పదార్థాలకు, గంజాయికి దూరంగా ఉండాలని, మత్తుపదార్థాలు సేవించడం వల్ల కుటుంబాలు చిద్రమవుతాయని తెలిపారు. గంజాయి తాగే వారికోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గంజాయి కేసులో రవాణా చేసిన, తాగినా ఉపేక్షించాబోమని హెచ్చరించారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

*నెక్కొండ, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసి ఆర్థికంగా, సామజికంగా ఉద్యమకేసులనుఎదురుకొని సాధించుకొన్నరాష్ట్రంలో ఉద్యమ కారులకు న్యాయం చేయాలని నెక్కొండ తెలంగాణ ఉద్యమకారుల ఫొరం అధ్యక్షులు కొత్త సంపత్ రెడ్డి ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన యాత్ర లో భాగంగా ఆదివారం నెక్కొండ కు విచ్చేసిన సందర్బంగా అంబేద్కర్ సెంటర్ లో584 మండలలో చేపట్టిన యాత్ర యొక్క హామీని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీ నెరవేరాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్త సంపత్‌రెడ్డి, ముదుసు కొమ్మ లు, అల్లియాదగిరి తాల్లూరి, లక్షయ్య, బిక్షపతి,దయ్యాలవెంకన్న పాల్గొన్నారు.

# దశర పండుగ సందర్భంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*నర్సంపేట, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త*

రాబోవు దసరా పండగ పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా



సమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ సభ్యుఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించినటువంటి త్రైత సిద్ధాంత భగవద్గీమరియు అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం లోని లక్నేపల్లి గ్రామంలో ఆదివారం త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక గ్రంథముల పరిచయ, ప్రచారం చేశారు. దశ అంటే పది అని , ఖిరఖి అంటే నశింప జేయడం అని అర్థం ఐదు కర్మేంద్రియాలను, ఐదు జ్ఞానేంద్రియాలను యోగ మార్గంలో నశింప జేయడం అంటే మొత్తం పది ఇంద్రియాలను జయించడమే దశరా పండుగ యొక్క అర్థం అని అందరూ తెలుసుకోవాలని గురువు గారు గ్రంథాలలో వ్రాశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కృష్ణవేణి గారు, రజిత విజయ లలిత సుమలత హేమలత సుష్మ వంశీ సుధాకర్ హారిక ధన్విక, రవి, స్వరూప రేఖ కృష్ణ, సుజాత, ఈశ్వర్, కాలయుక్తి లు పాల్గొన్నారు.

# వేయి స్తంభాల గుడిలో అత్యంత వైభవంగా జరిగిన బతుకమ్మ సంబరాలు

*సెప్టెంబర్ 21, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

హనుమకొండ వేయి స్తంభాల గుడి లో జరిగిన రాష్ట్రస్థాయి బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలు బతుకమ్మ పాట పాడి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ ఎంపీ కడియం కావ్య లతోపాటు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు.